




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 29-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 18 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## రైతు కోసం మరో అడుగు

# ముందుకు వేశాం

- 'వైఎస్ఆర్ జలకళ' కోసం రూ.2,340 కోట్లు
- 'వైఎస్ఆర్ జలకళ' పథకానికి శ్రీకారం
- మీటర్లు బిగించడం ద్వారా ఏ ఇబ్బంది ఉండదు : సీఎం జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ఎన్నికల హామీని నెరవేర్చారు. 'వైఎస్ఆర్ జలకళ' పథకానికి శ్రీకారం చుట్టారు. మెట్టభూములకు సాగు నీరు అందించేందుకు ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ జలకళ (ఉచిత బోర్లు) పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల మంది రైతులకు ఉచితంగా వ్యవసాయ బోర్లు వేయనున్నారు. 'వైఎస్ఆర్ జలకళ' కోసం ప్రభుత్వం రూ.2,340 కోట్లు ఖర్చుచేయబోతుంది. 5 లక్షల ఎకరాలకు ఉచిత బోర్ల ద్వారా సాగునీరు అందించనుంది. బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల కష్టాలను పాదయాత్రలో స్వయంగా చూసిన జగన్ వారికి అండగా నిలుస్తానని అప్పట్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. నవరత్నాల్లో భాగమైన ఆ హామీని నేడు నెరవేర్చారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు కోసం మరో అడుగు ముందుకు వేశామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అర్హులైన రైతులందరికీ ఉచిత బోర్లు ద్వారా వారి మెట్ట భూములకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ జలకళ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. శాస్త్రీయంగా భూగర్భ జల సర్వే అనంతరం బోరు వేసే ప్రాంతాన్ని గుర్తిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. పారదర్శకత కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. దరఖాస్తు నుంచి బోర్ డ్రిల్లింగ్ వరకు ఎప్పటికప్పుడు రైతుకు సమాచారం అందుబాటులో ఉండే విధంగా దీనిని రూపొందిస్తామని తెలిపారు.

**సర్వే ఖర్చులు కూడా ప్రభుత్వమే..**

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం జగన్ మాట్లాడుతూ..

తరువాయి 2లో..

## రైతుల సౌకర్యం కోసం ఉచిత బోర్లు

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం : "వైఎస్సార్ జలకళ" కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రూ.2300 కోట్ల వ్యయంతో రైతుల సౌకర్యం కోసం ఉచిత బోర్లు పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. అంతే గాక చిన్న, సన్నకారు రైతులకు వ్యవ సాయ పంపుసెట్టు ను ప్రభుత్వమే అమరుస్తుందని, ఇందుకోసం రూ. 1600 కోట్లు వెచ్చించనున్నట్టు తెలిపారు. విశాఖ పట్నం జిల్లా నుంచి పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, బి.సత్యవతి, ఎంఎల్ఏ లు కరణం ధర్మశ్రీ, ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబురావు, కన్నబాబు, అదీప్ రాజ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్

తరువాయి 2లో..



## ఈ ఏడాది దేవాలయాలపై దాడులు జరిగింది తక్కువే

### ఏపీ డీజీపీ గౌతం సవాంగ్



అమరావతి: అంతర్వేది ఘటన తర్వాత దేవాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ తెలిపారు. ఆలయాల మీద దాడులపై 19 కేసులు నమోదు, 12 మంది అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆలయాలపై దాడులన్నీ ఒకదానికి ఒకటి సంబంధం లేకుండా జరిగినవేనని తేల్చిచెప్పారు. గత ఐదేళ్లతో పోలిస్తే 2020లో దేవాలయాలపై జరిగిన దాడులు తక్కువే అన్నారు. గత ఆరేళ్లల్లో ఇలాంటి నేరాలకు పాల్పడిన 8,204 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చిత్తూరు

తరువాయి 7లో..

## 25 శాతం పాజిటివ్ కేసులు తగ్గుదల

### అధిక ఫీజులు వసూలు చేస్తే లైసెన్స్‌లు రద్దు..

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ జవహర్‌రెడ్డి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసుల సంఖ్య, మరణాలు తగ్గుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో రికార్డ్ స్థాయిలో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నామని.. 25 శాతం కరోనా పాజిటివ్ కేసులు తగ్గాయని ఆయన వెల్లడించారు. కొన్ని కొత్త

తరువాయి 2లో..

## ఎస్పీ బాలుకు భారతరత్న ఇవ్వండి : సీఎం జగన్



తాడేపల్లి: గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంకు 'భారతరత్న' ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాగా, అనారోగ్యం కారణంగా ఎస్పీ బాలు చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. 50 రోజుల క్రితం కరోనా బారిన పడ్డ ఆయన.. వైరస్ నుంచి కోలుకున్నప్పటికీ ఆరోగ్యం

తరువాయి 7లో..

# పోరాట స్ఫూర్తికి ప్రతీక జాషువా

- రిజర్వేషన్ లేకుండా దళితులు అభివృద్ధి చెందే సమాజం రావాలి
- బడుగు బలహీన వర్గాలు సాంఘిక హోదా కోసం పోరాటం చేయాలి
- హేళన చేసిన వారితోనే సత్కారం చేయించుకున్న విజ్ఞాని, ధీరుడు
- సంవత్సరంలో జాషువా కళాప్రాంగణం సిద్ధం

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : మహాకవి పద్మభూషణ్ గుర్రం జాషువా పేరిట రూ 3 కోట్లతో నిర్మించే కళా ప్రాంగణాన్ని ఆయన జన్మదినం నాటికి పూర్తి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం వి.ఎం.ఆర్.డి.ఎ.చిల్డ్రన్ ఎరీనాలో ఏర్పాటు చేసిన 125వ జయంతి రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోరాట స్ఫూర్తికి ప్రతీక జాషువా అని, అతని చిన్నతనంలో ఎన్ని అవమానాలు ఎదురైనా కుంగిపోకుండా ఎదురు తిరిగి పోరాడి కీర్తి శిఖరాలను అధిరోహించారన్నారు. దళిత బడుగు బలహీన వర్గాల వారికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. రిజర్వేషన్ లేకుండా దళితులందరూ అభివృద్ధి సాధించిన దినోత్సవం అని పేర్కొన్నారు. ఆరిన వర్గాలవా ఆ తీస్తే అది కూడా చేస్తానురు ముఖ్యంగా సాంఘిక హోదా కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జాషువా దళితుడిగా సాంఘిక బహిష్కరణ ఎదురుకొంటూనే పట్టుదలతో పోరాటం చేస్తూ తన కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో తనకంటూ ఓ స్థానం సంపాదించు కుంటూ నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి, సామ్రాట్, పద్మభూషణ్ బిరుదులు పొందే స్థాయికి ఎదిగారని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కొనియాడారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారు. అగ్రవర్ణ దురహంకారాన్ని చవిచూసిన జాషువా సౌమ్య పదజాలంతో నే వాటిని ఎదిరించారు అని చెప్పారు. "నాకు గురువులు ఇద్దరు పేదరికం, కుల మత భేదం. మొదటి ఓర్పును

తరువాయి 2లో..




# జలకళతో రాష్ట్రంలో ఉచితంగా 2 లక్షల బోర్లు

శ్రీకాకుళం : రాష్ట్రంలో ఉచితంగా 2 లక్షల వ్యవసాయ బోర్లు వేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. వై యస్ ఆర్ జలకళ కార్యక్రమంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే నాలుగు సంవత్సరాలలో రూ.2,340 కోట్లతో 2 లక్షల బోర్లు ఉచితంగా వేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రైతులకు ఉచితంగా బోర్లు వేయడం వలన 3 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని, 5 లక్షల ఎకరాలకు అందుబాటులోకి సాగు నీరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులకు మోటార్లు కూడా కల్పిస్తామని ఆయన తెలిపారు. ఇందుకు రూ.16 వందల కోట్లు అదనంగా ఖర్చు కాగలదని ఆయన అన్నారు. రైతులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేయలేని రైతులకు గ్రామ వాలంటీర్లు సహకారంతో దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించడం జరిగిందని చెప్పారు. బోర్లు వేయుటకు హైడ్రోజియాలజీ, జియో ఫిజికల్ సర్వే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బోరు మొదటి సారి పడకపోతే రెండవ సారి కూడా ప్రభుత్వమే తవ్విస్తుందని ఆయన అన్నారు. ఉచిత విద్యుత్ కు ఒక అడుగు ముందుకు వేస్తూ ఉచితంగా బోర్లు వేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతన్న జీవితంలో మార్పు రావాలనే ఆశయంతో పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులకు గతంలో ప్రభుత్వం బకాయి పడిన మొత్తాన్ని చిరునవ్వుతోనే చెల్లించామని ఆయన అన్నారు. వ్యవసాయ కనెక్షన్ లకు మీటర్లు బిగించడం వలన మోటార్లు కాలిపోవని అన్నారు. మీటర్లు వలన ఎక్కడ లోడ్ ఎక్కువగా ఉందో తెలుస్తుందని ఆయన వివరించారు. 30 సంవత్సరాల పాటు నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో జనతా బజార్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. వై యస్ ఆర్ జలకళ కార్యక్రమం వలన రైతులకు ఎంతో




ప్రయోజనం కలుగుతుందని భైరి గ్రామానికి చెందిన యండి అసిరి నాయుడు అనే లబ్ధిదారుడు చెప్పారు. అనేక సంవత్సరాలుగా పొలంలో బోరు వేయుటకు ప్రయత్నం చేస్తున్నామని, ఆర్థిక పరిస్థితి సహకరించక ఇప్పటికీ కలగానే ఉందని అన్నారు. వై యస్ ఆర్ జలకళ కార్యక్రమంతో కలలు సాకారమయ్యే రోజు వచ్చిందని ఆయన తెలిపారు. భావాజీపేటకు చెందిన పల్ల సూర్యనారాయణ అనే రైతు మాట్లాడుతూ వై యస్ ఆర్ జలకళ కార్యక్రమం రైతుల పట్ల వరం అన్నారు. వేల మంది రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రి రైతు బాంధవుడు అని ఆయన చెప్పారు. రైతులకు ఏది ప్రయోజనకరమో పూర్తిగా తెలిసిన



వ్యక్తి మన ముఖ్యమంత్రి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కలకాలం సియంగా ఉండాలని తద్వారా రైతుకు, రాష్ట్రానికి మేలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం జలకళ కు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, డిసిసిబి చైర్మన్ పాలవలస విక్రాంత్, జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, ఆర్.శ్రీరాములు నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్. కూర్మారావు, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, ఇపిడిసిఎల్ ఎస్ఇ ఎన్. రమేష్, భూగర్భ జలాల శాఖ డిడి ఎస్.లక్ష్మణరావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ దువ్వాడ శ్రీనివాస్., మామిడి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రైతు కోసం మరో అడుగు ముందుకు వేశాం

''వైఎస్ఆర్ జలకళ' కోసం రూ.2,340 కోట్లు ఖర్చు చేయబోతున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బోర్లు వేయించడంతో పాటు మోటార్లు బిగిస్తాం. మోటార్ల కోసం మరో రూ.1600 కోట్లు ఖర్చు పెడుతున్నాం. వాలంటీర్ల సహకారంతో గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. బోర్ ఎక్కడ వేస్తే నీళ్లు పడతాయన్న సర్వే కూడా చేస్తాం. బోర్ వేసేందుకు, సర్వే ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఇప్పటికే రైతులు వేసుకున్న బోర్లు ఫెయిలైతే.. మళ్లీ వేయిస్తాం. యూనిట్‌కు 6.80 పైసలు చొప్పున నెలకు రూ.9,272 విద్యుత్ బిల్లును భరిస్తాం. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.8,655 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వంలో పగటిపూట విద్యుత్ ఇవ్వాలనే ఆలోచన రాలేదు. గత ప్రభుత్వం హయాంలో ఫీడర్ల కెపాసిటీ 59 శాతం మాత్రమే ఉండేది. రూ.1700 కోట్లు ఖర్చు చేసి ఫీడర్ల కెపాసిటీని 89శాతానికి తీసుకొచ్చాం.

లోపాలుంటే రైతుకు ప్రశ్నించే హక్కు

మీటర్లు బిగించడం ద్వారా రైతులకు ఏ ఇబ్బంది ఉండదు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా లోడ్ తెలుసుకునేందుకే మీటర్లు. మీటర్ల ఏర్పాటుతో కరెంట్ ఎంత ఓల్టేజ్‌తో సరఫరా అవుతుందో తెలుసుకోవచ్చులో ఓల్టేజ్ ఉన్న చోట ఫీడర్ కెపాసిటీ పెంచి నాణ్యమైన విద్యుత్ ఇచ్చే అవకాశం ఉంటుంది. విద్యుత్ బిల్లులకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్‌లో వేస్తాం.రైతులే నేరుగా విద్యుత్ బిల్లులు చెల్లిస్తారు. విద్యుత్ సరఫరాలో లోపాలుంటే రైతుకు ప్రశ్నించే హక్కు ఉంటుంది. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం. 10వేల మెగావాట్ల సోలార్ పవర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం. సోలార్ ఉత్పత్తి ద్వారా యూనిట్ రూ.2.30కే అందుబాటులోకి వస్తుంది. రైతులపై విద్యుత్ భారం మోపుతున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దుష్ప్రచారం చేస్తున్న వారిని రైతులే నిలదీస్తారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో జనతాబజార్ తీసుకొస్తాం.'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, కన్నబాబు, అనిల్ కుమార్ యాదవ్, గుమ్మనూరు జయరామ్, సీదిరి అప్పలరాజు, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరైయ్యారు.

**ఉచిత బోర్లకు మార్గదర్శకాలు..**

గ్రామ వలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయాల్లో రైతులు సమర్పించిన దరఖాస్తులను తొలుత వీఆర్వో పరిశీలిస్తారు. అక్కడి నుంచి డ్వామా ఏపీడీకి వెళ్తాయి. ఆ దరఖాస్తులను ఆయన భూగర్భ జలాల సర్వే కోసం జియాలజిస్టుకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి రాగానే డ్వామా ఏపీడీ ఆ దరఖాస్తుకు పరిపాలనా అనుమతి ఇస్తారు.

-అనుమతి అనంతరం కాంట్రాక్టర్ బోరుబావులను తవ్వుతారు.

- ఒకసారి బోర్‌వెల్ విఫలమైతే మరోసారి కూడా బోర్ వేస్తారు.

- ఈ పథకం కింద వేసే అన్ని బోర్లకు సామాజిక ఆడిట్ నిర్వహిస్తారు.

- ఈ కార్యక్రమం సమర్థవంతంగా పర్యవేక్షణకు, అమలుకు రాష్ట్ర స్థాయిలో పీఎంయూ (ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్) ఏర్పాటు చేస్తారు.

- బోర్ వేయడం పూర్తయిన తరువాత కాంట్రాక్టర్‌తో పాటు లబ్ధిదారుడి సమక్షంలో జియో ట్యాగింగ్‌తో కూడిన డిజిటల్ ఫొటో తీస్తారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతీక జాషువా



నేర్పితే రెండవది ఎదిరించే ధైర్యాన్ని చ్చిందని'' జాషువా చెప్పేవారన్నారు, హిందువుల బహిష్కరణలు క్రైస్తవుల నిరసనలనూ ఎదుర్కొన్నారు. తిరుపతి వెంకట కవులు అయిన చల్లపిల్ల వెంకట శాస్త్రి జాషువా గారి పాదాలకు గండపెండేరం తొడిగారిని, ఆయన రచనలు శబ్దాలంకారం భాష పండిత పామరుల ప్రశంసలను పొందాయన్నారు. ఆయన రచించిన గబ్బిలం నవలను గూర్చి వివరించారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ జీవితంలో సాంఘిక వేదనలు, కష్టాలు చవి చూసిన జాషువా సమాజంతో బడుగు బలహీన వర్గాల హక్కులను గూర్చి అణగారిన వర్గాల హక్కులను సాధించడానికి మార్గదర్శకత్వం అయ్యారని పేర్కొన్నారు. ఆయన చిన్నతనంలోనే అసమానతలు సమాజ రుగ్మతలపై పోరాడారన్నారు. సామాన్య తెలుగులో సరళంగా స్పష్టంగా సూటిగా చెప్పే రచనలు కవిత్వాలను మనకు అందించారన్నారు. రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక సమితి అధ్యక్షురాలు వంగపండు ఉష మట్లాడుతూ జాషువా కవిత్వం గుండెలను తాకుతుంది అని, "వడగాల్పు నా రచన - వెన్నెల నా కవిత్వం'' అన్న మహనీయుడని తెలిపారు. కవిత్వమే ఆయుధంగా ఆయన మూఢాచారాలపై యుద్ధం చేశారన్నారు.

జివిఎంసి కమిషనర్ జి సృజన, కమిషనర్ పి.కోటేశ్వరరావు ప్రసంగించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ఎన్.ప్రసాదరావు,ఎస్సీ, ఎస్టీల పై దాడుల మానిటరింగ్ కమిటీ సభ్యులు పి మల్లేశ్వరరావు, జోసెఫ్ చెన్న సత్యం వెంకటేశ్వరరావు అప్పన్న, వంగపండు ఉష తదితరులను సత్కరించారు.

అనంతరం మంత్రి గుంటూరులో నిర్మించబోయే జాషువా కళాప్రాంగణం ఆకృతి (Tomb)చిత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ జి. సృజన, ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ పి. కోటేశ్వరరావు, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు సాంస్కృతిక సమితి డైరెక్టర్ మల్లిఖార్జునరావు సాంఘిక సంక్షేమ శాఖ జెడి రమణమూర్తి ఏ విజయనిర్మల వంశీకృష్ణ యాదవ్ మళ్ల విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మణిభూషణ్ కు 'దర్శక కళామణిరత్న' జాతీయ విశిష్ట ప్రతిభ పురస్కారం



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ,రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టీవీ టూరిజం ఛానల్ అధినేత ప్రముఖ దర్శకుడు శ్రీ మణి భూషణ్ గారికి "'' దర్శక కళామణిరత్న'''' జాతీయ విశిష్ట ప్రతిభ పురస్కారం కి గాను ఎంపిక చేసినట్టు ఆదరణాలయం చారిటీస్ మరియు వేదిక క్రియేటివిటీ,కల్చరల్,టాలెంట్ %డ% వేరియస్ సిల్క్ సొసైటీ , అధ్యక్షులు శ్రీ డా. నరేంద్ర అరవల్లి గారు ఈ సన్మాన కార్యక్రమం నవంబర్ నెల 1 వ తారీఖున 2020, విజయవాడ లో జరుగుతుందని తెలియజేశారు. వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయినా ప్రవృత్తి రీత్యా సమాజ పట్ల ప్రేమ , భాద్యత కలిగిన చిత్ర దర్శకుడు గా గత 23 సంవత్సరాల నుండి ఎన్నో సేవ కార్యక్రమాలతో ఇటు కంప్యూటర్ విద్యని , పర్యాటక రంగాన్ని , సినీ రంగాన్ని , ప్రకృతి , పర్యావరణం , నీరు , పరిశుభ్రత , రహదారి భద్రత , ఎన్నో సామజిక చైతన్య అంశాలపై వీశేష కృషి చేస్తూ ప్రజల్ని జాగృతం చేస్తున్న మణి భూషణ్ గారి సేవలను గుర్తించి ఈ అవార్డు కు ఎంపిక జరిగిందని . వారికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం , పర్యాటక శాఖ నుండి 4 సార్లు ఉత్తమ పురస్కారాలను పొందారని, సమాజ మిత్ర, సంఘమిత్ర, విశాఖ ఆణిముత్యం,విశాఖ రత్న, గురు బ్రహ్మ, ఉత్తమ పర్యాటక ప్రోత్సాహకుడు ఎన్నో బిరుదులతో సత్కరించబడి ప్రముఖుల

మన్ననలను , ప్రపంచ పర్యాటకుల అభినందలు పొందిన, మానవత్వం నిండిన ఈ లాంటి సమాజ సేవకులని గౌరవించుకోవడం వారిని ప్రతిభని ప్రోత్సహించడం సమాజం యొక్క భాద్యతగా గుర్తించి వారికీ జాతీయ విశిష్ట ప్రతిభ పురస్కారం అందిచండం జరుగుతుందని తెలియజెసారు.

మణి భూషణ్ గారు ఈ అవార్డు గురించి స్పందిస్తూ నిజంగా ఇది ఒక గొప్ప గౌరవం సమాజం పట్ల మాకున్న భాద్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న సేవ కార్యక్రమాల ద్వారా ప్రజల్ని చైతన్యవంతులు చేస్తామని. అవార్డులు మాకు , మా ప్రతిభకు గుర్తింపు తీసుకు వచ్చే సాధనాలని , వీటి ద్వారా మరింత ప్రేరణ కలుగుతుందని ఈ సందర్భంగా వేదిక సీసీటీవీ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

## చిల్లర వర్తకులను ఆదుకోండి




గాజువాక: చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న చిల్లర వర్తకులను ఆదుకోవాలని గాజువాక చిల్లర వర్తక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం గాజువాక మార్కెట్ లోని సంఘం కార్యాలయంలో సంఘం ప్రతినిధులు సమావేశం జరిగింది. పేదలైన తాము చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని, కూరగాయలు, చేపల వ్యాపారాలతో పాటు పలు వ్యాపారాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎదుగు బొదుగూ లేని జీవితాలతో జీవనాన్ని కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ పరంగా చిల్లర వర్తకులకు జీవనోపాధి కోసం పలు పథకాలను అమలు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి జీవనోపాధి కోసం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు ఎం.రామారావు, ఉపాధ్యక్షులు కర్రి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎస్.కె.సలీం, ప్రతినిధులు కె.అప్పారావు, గెడ్డం సత్తి బాబు, సీ.పీ.ఐ నాయకులు అప్పారి విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానం తో అంగన్‌వాడీ భవిష్యత్తు మారాలి

### అంగన్వాడీ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సచివాలయంలలో ఫిర్యాదు



నర్సీపట్నం : నూతన విద్యా విధానం ద్వారా అంగన్వాడిల భవిష్యత్తు బాగు పడాలనే నినాదం తో అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటీయూసీ) నర్సీపట్నం ప్రాజెక్టు లో పలు సచివాలయాల్లో అంగన్వాడీ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటీయూసీ) పిలుపు మేరకు విశాఖ జిల్లాలోని పెందుర్తి , భీమిలి ,నర్సీపట్నం ,కొయ్యూరు తదితర ప్రాజెక్టులలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేరే విధంగా ఫిర్యాదులు అందజేశారు. సందర్భంగా నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో రోలుగుంట మండలం, గొలుగొండ మండలం, నర్సీపట్నం మున్సిపాలిటీ , రూరల్ లోని సచివాలయంలలో ఆందోళన చేపట్టి వినతి పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యమ్ అప్పలరాజు మాట్లాడుతూ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ తోపాటు పింఛను సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన విద్యా విధానం తో అంగన్వాడీల విధులకు ఆటంకం కలగకుండా వారిలో నైపుణ్యాన్ని పెంచి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధానమైన డిమాండ్ తో ఈరోజు కార్యక్రమం చేపట్టామన్నారు .

## అన్నవరం దేవస్థానం ఉద్యోగుల జీతభత్యాలు చెల్లింపు కొరకు కమిషనర్‌ని కలిసిన ఎమ్మెల్యే పర్వత



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఉద్యోగుల జీతభత్యాలు చెల్లింపు కొరకు మిగులు నిధులు నుంచి 10 కోట్ల రూపాయల ఎఫ్ డి ఆర్ లను రద్దు చేయు ప్రతిపాదనల గురించి ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ విజయవాడ లోని దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం నకు వెళ్ళి అక్కడ కమీషనరు వారికి సిఫార్సు చేసినారు.

ఈ సమావేశంలో దేవస్థానం ఉద్యోగ సంఘం నాయకులు పిఆర్వో కొండలరావు,సూపరింటెండెంట్లు కర్ర.శ్రీనివాస్, అనకాపల్లి ప్రసాద్ మరియు పెద్దింటి. తలుపులయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యం కోసం ఉచిత బోర్లు

కార్యాలయం ప్రాంగణంలో రిగ్గులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వం అని, రైతులు ఇబ్బంది పడకుండా, రైతు భరోసా కేంద్రాలు, ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు ఉచిత బోర్లు వేసేందుకు " వైఎస్సార్ జలకళ " పథకం ప్రారంభించారని అన్నారు. ఈ జలకళ వల్ల రూ. 2,300 కోట్లతో 2 లక్షల బోర్లు రైతులకు మంజూరు చేసారని, దీని వలన 5 లక్షల ఎకరాలు సాగు చేయవచ్చునని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు మోటార్లు ఉచితంగా బిగిస్తారని తెలిపారు.

అర్హత ఉన్న ప్రతీ రైతు పొలంలో బోర్లు వేస్తారని, ఒకవేళ ఏ కారణం వల్ల నైనా బోర్లు విఫలమైతే మళ్లీ వేస్తారని తెలిపారు. ఆన్ లైన్ లో గాని, గ్రామ సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చు నని తెలిపారు.

## 25 శాతం పాజిటివ్ కేసులు తగ్గుదల

ప్రాంతాల్లో కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని, ఇప్పటి వరకు 26 ఆసుపత్రుల కోవిడ్ లైసెన్సులు రద్దు చేశామని ఆయన వెల్లడించారు. "తూర్పుగోదావరి లో 17 ఆస్పత్రుల లైసెన్స్ లు రద్దు చేశాం. ఎవ్వరు అధికంగా డబ్బులు వసూలు చేసిన కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కి కూడా ఇదే చెప్పా. రెండో వేవ్ కూడా ఉంటుంది. కేసులు నమోదవుతాయి. ఉభయగోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉన్నాయి. అక్కడ గ్రామాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది. దాని వలన ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నాయని'' జవహర్‌రెడ్డి వివరించారు. కంటైన్మెంట్ కానీ ప్రాంతాల్లో కూడా ర్యాండమ్ సర్వే చేస్తున్నామని, రెండోసారి కూడా కరోనా పాజిటివ్ వస్తున్న కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల జరుగుతుందని, మన రాష్ట్రానికి సంబంధించి ఇంకా స్పష్టత రావాల్సి ఉందని ఆయన చెప్పారు. హోం ఐసోలేషన్‌లో ఉన్నవారికి కూడా కిట్లు ఇస్తున్నామని, 2 లక్షల కిట్లు కొనుగోలు చేశామని జవహర్‌రెడ్డి వెల్లడించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి

## - వైసీపీ గాజువాక ఇంఛార్జి తిప్పలదేవన్ రెడ్డి



గాజువాక : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని గ్రామంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని వైసీపీ గాజువాక ఇంఛార్జి తిప్పల దేవన్ రెడ్డి పేర్కొన్నారు. జీ వీ ఎం సీ 76 వార్డు చినకోరాడ గ్రామం శ్రీ కుంచ మాంబ సేవా సంఘం నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కమిటీ కాల పరిమితి రెండేళ్లు పాటు ఉంటుందని గ్రామ ప్రెసిడెంట్ జొమ్మల అప్పలరాజు తెలిపారు. గౌరవ అధ్యక్షులు గా కడవల తతబ్బా యి, పిల్లి మహా లక్ష్మి, బొసెట్టి అప్పారావు, మునస దుర్గాలు, వైస్ ప్రెసిడెంట్ అం డిబోయిన అప్పల రాజు, కార్య దర్శి పూడి వెంకట సింహాద్రి కొండ బాబు, మునస వెంకట రావు, పూడి అప్పారావు, ఏళ్ళంకి వెంకట రమణ, ఓనుము అప్పల రాజు, పొలవరపు వెంకటమని కమిటీ సభ్యులుగా కొంసాగుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# అన్ని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లలో అడ్మిషన్లకు అవకాశం



విశాఖపట్నం : జిల్లాలో గల అన్ని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లలో పదవతరగతి, ఇంటర్మీడియట్‌లలో 2020-21 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ప్రకటన చేసియున్నారు. ఆగస్టు 31వతేదీ నాటికి 14 సం॥లు నిండిన వారు పదవతరగతి లోను, 15 సం॥లు నిండిన వారు ఇంటర్మీడియట్‌లోను ప్రవేశించుటకు అర్హులని తెలిపారు. మహిళలకు, వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి ప్రవేశ రుసుములో మినహాయింపు కలదని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకోవలసిందిగా సూచించారు. మిగిలిన వివరములన్నీ apopenschool.org వెబ్‌సైట్ నందు పొందుపరచబడినవని తెలిపారు.

# చిల్లర వర్తకులకు ఐడి కార్డులు పంపిణీ



అక్కయ్యపాలెం : స్థానిక 80 ఫీట్ రోడ్డులో విశాఖ ఫుట్ పాత్ మరియు తోపుడు బల్ల కార్మిక సంక్షేమసంఘం అక్కయ్యపాలెం ఆధ్వర్యంలో పాత 32, 34 వార్డులలో ఉన్న చిల్లర వర్తకులకు ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా వర్తకులకు ఐ డి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొనాల శ్రీనివాస్, సంఘ అధ్యక్షుడు ప్రకాష్, వామన మూర్తి, అనిల్‌కుమార్ రాజు, నీలి రవి, హాబీబ్, ఎవిఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో

# ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర విచ్చేశారు. ఈ సందర్భంగా ఎం. రవీంద్ర మాట్లాడుతూ భగత్ సింగ్ ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించారని, 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరి తీయబడ్డారని తెలిపారు. భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్క బొడుచుకుంటాయని, అతనొక జ్వలించే నిప్పు కణిక అని, రెపరెపలాడే విప్లవ పతాకమని కొనియాడారు.

భగత్‌సింగ్ జన్మదినాన్ని పురస్క రించుకొని సాంస్కృతిక కళాకారులకు నిత్యా వసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు కాళ్ళ అశోక్‌కుమార్, పేరి శ్రావణ్, దిలీప్ ఈశ్వర్‌రాజ్, ప్రసాద్ రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ బాలసుబ్రమణ్యంకి ఘన నివాళి

### జూన్4వ తేదీన సింగర్స్ డే గా ప్రకటన



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర సినీ దర్శకుల సంఘం, హెల్ప్ టు హెల్ప్ ఫౌండేషన్, లండన్, ఏవికె ఫౌండేషన్ హైదరాబాద్, రంగసాయి నాటక సంఘం, శ్రీ షిరిడిసాయిఛారిటబుల్ ట్రస్ట్ ఎం.వి.పి కాలనీ, ఏపీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. విశాఖపట్నం లో విశాఖ హేపీ ఫంక్షన్ హాలు లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.యం.నాయుడు, బాదంగీర్ సాయి, నరవ ప్రకాష్ రావు, మీగడ శివశ్రీ, జి.వేద భాస్కరం, రెడ్డం యాదకుమార్, సత్య కుమార్, జబర్దస్త్ ప్రకాష్, హుష్ కాకి అప్పారావు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలు జన్మదిన మైన జూన్ (4) నాలుగో తేదీని ప్రతి సంవత్సరం సింగర్స్ డేలి గా పాటించాలని అన్ని సంఘాలు ఏక గ్రీవంగా ప్రకటించడం జరిగింది.

### డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్నినిర్వహించిన

# ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ మంగపతిరావు



విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రాంను ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ మంగపతి రావు టోల్ ఫ్రీ నెం. 1800- 4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించే నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో 1వ జోన్ కు సంబందించి 01, 2వ జోన్ కు సంబంధించి 04, 3వ జోన్ కు సంబంధించి 02, 4వ జోన్ కు సంబంధించి 01, 5వ జోన్ కు సంబంధించి 10, 6వ జోన్ కు సంబంధించి 05, 7వ జోను (అనకాపల్లి)కు సంబంధించి 01, పి.డి.(యు.సి.డి) సంబంధించి 01, మొత్తము 25 ఫిర్యాదులు ఫోన్ ద్వారా స్వీకరిం చారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ డా.జి.సృజన ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్ల తోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరిం చేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, ఆర్. సోమన్నా రాయణ, ప్రధాన ఇంజినీరు వెంకటేశ్వర రావు, సి.సి.పి. విద్యుల్లత, జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయ భారతి, అసిస్టెంట్ డైరెక్టర్(ఉద్యానశాఖ) ఎం.దామోదరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సర్దార్ భగత్‌సింగ్ 114 వ జయంతి సందర్భంగా ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్‌లో రక్తదాన శిబిరం



విశాఖపట్నం : విప్లవ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ సర్దార్ భగత్ సింగ్ 114 వ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఎ.ఐ.వై.ఎఫ్) ఆధ్వ ర్యంలో విశాఖపట్నం రామనగర్ లైన్స్ క్లబ్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు సందర్శించి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ అతి చిన్న వయసు 23 సం"లొనే దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడ లాడించి అసువులు బాసిన యువ కిశోరం సాహిద్ భగతసింగ్ అని నేటి తరం యువత ఆయన స్ఫూర్తితో జన్మదినం రోజున అఖిల భారత యువజన సమాఖ్య రక్తం దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కె.సత్యాంజనేయ, ఎఐవైఎఫ్ జిల్లా నగర కార్య దర్శులు జి.బుజ్జి గణపతి, వి.అమర్, వి.సత్యనారాయణ, మధురెడ్డి, హరీష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి ఆధ్వర్యంలో

# ప్రైవేట్ స్కూల్ టీచర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం : కోవిడ్ కారణంగా ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న టీచర్లకు ఎం.ఎన్. ఆచారి మాస్టర్ స్టూడెంట్స్ గ్రూప్ మరియు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ల ఆధ్వర్యంలో బియ్యం మరియు నిత్యావసర సరుకుల పంపిణీ కిటిన్ పేట సన్ స్కూల్ లో నిర్వహించారు. కరోనా లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలు మూత పడడంతో వేత నాలు లేక అవస్థలు పడుతున్న ఉపాధ్యా యులను ఆదుకోవడం కోసం ఫాబ్ మరియు ఎం.ఎన్. ఆచారి మాస్టర్ స్టూడెంట్స్ గ్రూప్ ల సభ్యుల సహకారంతో ముప్పై ఐదు మంది ఉపాధ్యా యులకు నిత్యావసర సరుకులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్. ఆచారి మాస్టర్, హిందు ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు, సీనియర్ వైస్సార్సీపీ నాయకులు కొప్పల రమేష్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ ప్రతినిధులు సతీష్, అరుణ్ కుమార్, భీమిలి ప్రెస్ క్లబ్ కోశాధికారి అడిదం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి తాళలేక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య

భీమునిపట్నం : కడుపు నొప్పి తాళలేక యువకుడు ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన భీమిలి లో చోటుచేసుకుంది. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం విశాఖ, జాలారిపేటకు చెందిన పిల్లా వీర్రాజు (18) గాజువాక లో కాకతీయ ఐటిఐ లో ఎలక్ట్రానిక్ ట్రేడ్ లో ఫైనల్ ఇయర్ చదువుచున్నాడు. కాగా గత 4నెలలుగా స్థానిక బోయివీధి లో ఉన్న తన అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నాడు. అయితే మృతునికి గతకొద్ది రోజులుగా కడుపు నొప్పి రావడంతో తల్లి రెండు రోజుల క్రితం వీర్రాజు ను విశాఖ రమ్మని కోరగా రానని చెప్పడం తో తల్లి విశాఖ వెళ్ళిపోయింది. కాగా ఆదివారం ఉదయం తీవ్రంగా కడుపు నొప్పి రావడంతో గదిలోకి వెళ్లి ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గదిలోకి మృతుని పిన్ని కొడుకు సంతోష్ వెళ్లి అన్నయ్య ఫ్యాన్ కు వ్రేలాడుతున్నాడనీ కేకలు వేయడంతో అందరూ వెళ్లి చూడగా వీర్రాజు ఫ్యాన్ కు ఉరివేసుకొని ఉండడంతో దింపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారణ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్.ఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# చోడవరంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు



భగత్‌సింగ్ కు నివాళులర్పిస్తున్న నవయుగ సమాఖ్య నాయకులు

చోడవరం : చోడవరం పట్టణంలోని నవయుగ సమాఖ్య, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భగత్ సింగ్ 113వ జయంతి వేడుకలను నిర్వహిం చారు. నవయుగ సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా భగత్ సింగ్ చిత్రపటానికి నవయుగ సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎ.భాస్కర్ రావు పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల అతి చిన్న వయసులోనే దేశం కోసం తన జీవితాన్నే అర్పించిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలకు పైగా అవుతున్న త్యాగ మూర్తుల ఆశయాలు నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ రుద్రి, ఎన్ హరి, డిజముత్యాలు, డి.కుమారి పాల్గొన్నారు.

# రహదారిపై యువకుడి వీరంగం



కంచరపాలెం : కంచరపాలెం రైతు బజార్ కూడలి వద్ద సోమవారం యువకుడు వీరంగం సృష్టించి పోలీసు లకే పరుగుపెట్టించాడు. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం రైతు బజార్ కూడలి వైపుగా వెళ్తున్న ఆటో ను తప్పుడు మార్గంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడు ఢీ కొట్టాడు. దీంతో తన ఆటో ను ఎందుకు డీ కున్నావని ప్రశ్నించడంతో యువకుడు ఒక్కసారిగ ఆటో డ్రైవర్ పై ఎదురు తిరిగాడు. ఆటో లో ప్రయాణికులు నచ్చజెప్పే ప్రయత్నం చేయడంతో వారిపై ఎదురు దాడికి దిగాడు.

విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసు అక్కడికి చేరుకొని యువకుడిని అధుపులోకి తీసుకొనే ప్రయత్నం చేయడంతో యువకుడు అక్కడి నుండి పరుగు తీశాడు. ఎట్టకేలకు పోలీసులు యువకుడుని అదువులోకి తీసుకొని స్టేషనుకు తరిలించారు.

# ఏయూ పీజీ పరీక్షలు ప్రారంభం

### - పటిష్టంగా పరీక్షల నిర్వహణ - పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రెక్టార్, రిజిస్ట్రార్‌లు



ఏయూ : ఆంధ్రవిశ్వ విద్యాలయం పరిధిలో పీజీ చివరి సెమిస్టర్ పరీ క్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి. పరీక్షలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహిస్తున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భౌతికదూరం పాటిస్తూ పరీక్షల నిర్వహణ జరుపు తున్నారు. ఉదయం జరిగిన పరీక్షలను ఏయూ రెక్టార్ కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ జి.విరవీంద్ర నాథ్‌బాబులు పరిశీ లించారు. పరీక్ష కేంద్రాలలో ఆక స్మికంగా తనిఖీ చేసి, పరీ క్షల నిర్వహణ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

# జనసేనలో పలువురు చేరిక

భీమునిపట్నం : జివిఎంసి భీమిలి జోన్ ఒకటవ వార్డుకి చెందిన కొంతమంది యువకులు మరియు మహిళలు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితు లై. జనసేన పార్టీ లో జాయిన్ అయ్యారు వారికికార్పొరేట్ అభ్యర్థి నిపరిమి భువనేశ్వరి జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అర్.సతీష్, కె.సతీష్, కిరణ్, స్వరాజ్, ప్రీతమ్, గిరి, త్రివేణి, లక్ష్మి మరియు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### హింస వద్దన్న పరమహంస

గాంధీజీ పుట్టి నేటికి వందేళ్లయింది. అయితే వారి సిద్ధాంతాల ప్రాముఖ్యతను బేరీజు వేయడంలో గడిచిన రెండు దశాబ్దాల కాలమే ఎంతో ముఖ్యమైనది. ఈ రెండు దశాబ్దాలలోనూ ఎన్నో మార్పులు వచ్చాయి. నిజానికి ఈనాడు గాంధీజీ ఆశయాలు, దృక్పథం అనుసరణీయాలు, కాలానుగుణ్యమైనవి అన్న విషయాలు చర్చనీయాంశాలు అయ్యాయి. గాంధీజీ అభిప్రాయాల మీద ఈనాడు ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నాయో, ఆయన ఉన్న రోజుల్లోనూ అన్ని అభిప్రాయ భేదాలుండేవి. అయితే ఆనాడు ఆయన సిద్ధాంతాలు ఆనాటికి వర్తిస్తాయా, వర్తించవా అన్న చర్చ అంతగా జరగలేదు. అందుకు ఒక విధంగా ఆయన వ్యక్తిత్వమే కారణం.

ఆనాటి ఆంగ్ల ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం కూడా గాంధీజీ సిద్ధాంతాల మీద విశ్వాసాన్ని, గౌరవాన్ని కలిగించడానికి దోహదం చేసింది. గడిచిన ఈ రెండు దశాబ్దాలలోనూ మనం మూడు ఘట్టాలను అధిగమించినట్టు కనిపిస్తుంది. గాంధీజీని ఇంచుమించు దేవునిగా భావించగల వాతావరణం అలుముకున్న రోజులు పోయాయి. ఆ తర్వాత గాంధీజీని మహాత్ముడిగా పూజించడం, ఆయన

ఆశయాలను గౌరవ ప్రపత్తులతో మననం చేసుకోవడం కేవలం నిత్యకృత్యాలుగా మారిన రోజులు కూడా పోయాయి. కొన్నేండ్ల కిందటే మనం మూడో ఘట్టంలోకి కూడా అడుగుపెట్టాం. రానురాను యంత్రతంతుగా జరిపించే ఆ తతంగం కూడా మందగిస్తున్న ఘట్టం ఇది. అందువల్ల ఈ శతజయంతి ఉత్సవాల సందర్భంలో మనల్ని మనమే వేసుకోవాల్సిన ప్రశ్న ఒకటి ఉదయిస్తుంది. మళ్లీ మనం ఈ శ్రద్ధాసక్తులు లేని కార్యక్రమాలను పునరుద్ధరించడానికి ఈనాడు ప్రయత్నించాలా? లేక నిజమైన విశ్వాసంతో ఈ సిద్ధాంతాలను మనసారా గౌరవించి, గాఢంగా అభిమానించి అవగాహన చేసుకునేందుకు తోడ్పడే వాతావరణం సృష్టించు కోవాలా? అని.

సమాజం అస్తవ్యస్తం కాకుండా కొత్త మార్పులు తీసుకురావడమే మనం ఎప్పుడూ ఎదుర్కొంటూ ఉన్న క్లిష్ట సమస్య. అయితే దురదృష్టవశాత్తు మార్పులు తేకుండా అన్యాయాన్ని ఎదుర్కోవడం కానీ, సంఘ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయకుండా మార్పులు తేవడం కానీ సాధ్యపడలేదు. సాంఘిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయినప్పుడు మానవ సంఘం అనేక ఇక్కట్లకు లోనవుతుంది.

గాంధీజీ దృక్పథం సమగ్రమైనది సమ్యగ్దర్శనాయుతమైనది అన్నంతమాత్రాన భవిష్యత్తులో ఈ దృక్పథం స్థానమేదో నిర్ణయించడంలో సందిగ్ధాలకు తావుండవలసిన పనిలేదు. ఆయన దృక్పథంలోని కాలాన్ని, ఎల్లలను కూడా అధిగమించి చరిత్రలో గాఢంగా నిలిచే సత్యాలేవో, దేశ కాల పరిధులకు లోబడిన అంశాలేవో గత రెండు దశబ్దాల చరిత్రే ధృవపరిచింది. ఈ దృష్టే ఆయనను 'మహాత్ముడిని చేసింది'. మన దేశ అవధులను కూడా అధిగమించి సర్వత్రా పరివ్యాప్తం కాగల ఒక ప్రత్యేకతను ఆయన సిద్ధాంతాలకు ఆపాదించింది. ఈ గాంధేయ దృక్పథం ప్రసరింపజేయవలసిన వివిధాంశాలు దేశ కాలాలను బట్టి మారితే మారవచ్చు. ఆ విధమైన మార్పుకు అనుకూలంగా ఉండటం దాని ప్రాథమిక సత్య లక్షణానికే నిదర్శనంగానీ దాని అసమగ్రతకు కాదు.

అసలు గాంధీజీ దృక్పథానికి సంబంధించిన అత్యంత మూలభూతమైన అంశమేది?.. ఇక్కడ మూలభూతం అనే మాటకు, ఈయన దృక్పథానికి సంబంధించిన ఇతర అంశాలు ఈ ప్రాతిపదిక సిద్ధాంతం నుంచి ఉద్భూతమౌతాయని మాత్రమే అర్థం కాక, వివిధ సమయాల్లోనూ, వివిధ పరిస్థితుల్లోనూ కూడా ఈ సిద్ధాంతాలు క్రియాశీలమైనవిగా ఉంటాయని భావించాలి. దీనిదృష్ట్యా, సాంఘిక పరివర్తన యొక్క గతిశీలతనే గాంధీజీ ప్రసాదించిన మూలసూత్రంగా పేర్కొనవచ్చు. ప్రసిద్ధ సాంఘిక శాస్త్రవేత్త కారల్ మార్క్స్ వలనే గాంధీజీ కూడా ప్రపంచాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా దానిని మార్చవలసిన ఆవశ్యకతను కూడా గుర్తించారు. ఇటువంటి మార్పును సాధించడానికై ఆయన చూపించిన సాధనోపాయాలు వేలాది యుగాల మానవ చరిత్రలో అపూర్వమైనవి. సాంఘిక పరివర్తనను సాధించడానికి అప్పటివరకు బలప్రయోగం, యుద్ధం మాత్రమే సాధనంగా ఉండేవి. అయితే, గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని ప్రవచించిన తొలి ప్రవక్త కాదు. ఆయనకు పూర్వం ఎందరో మహానుభావులు అహింసా ధర్మాన్ని ప్రబోధించారు. అయినప్పటికీ వారందరూ 'అహింస'ను సమాజంలో వ్యక్తిగా మనుగడ సాగించడానికై మానవునికి అందుబాటులో ఉన్న ఒక జీవన విధానంగా మాత్రమే పరిగణించారు. అయితే వ్యక్తిగత జీవితంలో మార్పు తేవడానికే కాకుండా సమాజంలో మార్పు తీసుకొని రావడానికి, అంతర్జాతీయ జీవితంలో వివిధ సామాజిక వ్యవస్థల మధ్యగల సంబంధాలలో మార్పును తేవడానికి కూడా 'అహింస'ను సాధనంగా వినియోగించవచ్చునని గాంధీజీ రుజువు చేశారు. ఇదే ఆయన విశిష్టత.

## ఘనంగా ఫిల్మ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ జన్మదిన వేడుకలు




సీతమ్మధార: ప్రముఖ దర్శకులు పూరి జగన్నాద్ పుట్టినరోజు సందర్భంగా ఉత్తర నియోజకవర్గ వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నంబాల రాజేష్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ పుట్టిన రజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పృధ్వి, అమర్, చినబాబు , విశ్వనాధ రాజు, ప్రవీణ్, చౌదరి గారు పాల్గొన్నారు.

## వైయస్సార్ జలకళ కార్యక్రమంలో పాల్గొన్న సీదిరి శ్రీదేవి



వజ్రపుకొత్తూరు: మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి వజ్రపుకొత్తూరు గ్రామంలో వై.యస్.ఆర్ జల కళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.

ఈసందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రైతులు ఈ పథకం కోసం తమ పరిధిలోని గ్రామ వాలంటీర్ల ద్వారా గ్రామసచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలాగే ఆన్‌లైన్‌లోనూ దీనికోసం దరఖాస్తు చేసుకునే వీలు కల్పించడం జరుగుతుందని. రైతులు చేసుకున్న దరఖాస్తులు గ్రామ సచివాలయం స్థాయిలోనే పరిశీలించి అర్హులైన రైతులకు బోరుబావులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమం ద్వారా లక్షల హెక్టార్ల నేలను సాగులోకి తీసుకురావచ్చని,రైతులు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల నాయకులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ యొక్క రెగ్యులరైజేషన్ గురించి గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీస్ తో మాట్లాడి త్వరగా రెగ్యులరైజేషన్ కార్యక్రమం జరిగేటట్టు తన వంతు చేయమని విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం సమర్పించారు. ఈ విషయమై హెల్త్ మినిస్టర్ తో మాట్లాడి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వంశీకృష్ణ శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కృష్ణ మోహన్ నాగరాజు ఆచారి, వై.వి.రమణ, రమణ, చెలం. వేణుబాబు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు భగత్‌సింగ్ కు ఘన నివాళి



అచ్యుతాపురం : విప్లవవీరుడు భగత్ సింగ్ 113 వ జయంతి సందర్భంగా కొత్త మొసయ్యపేటలో సోమవారం డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ , జెవివి నాయకులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో చింతకాయల, శివాజి కూండ్రపు సోమునాయుడు , మారిశెట్టి వెంకటప్పారావు , కె మాధవి , ధనరాజు , ఎస్ ఎన్ నాయుడు , జాన్ , రామ్ కుమార్ , ధనలక్ష్మి , భువన తదితరులు పాల్గొన్నారు .

## యూజిడి పనులు సత్వరం పూర్తి చేయాలి



గాజువాక: గాజువాక పట్టణ అభివృద్ధి లో భాగంగా జీ.వీ.ఎం.సీ అధికారులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూ.జీ.డి) పనుల నేపథ్యంలో రోడ్లన్నీ తవ్వివేయడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని, యూ.జీ.డి పనులను సత్వరమే పూర్తి చేయాలనీ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీ.పీ.ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గాజువాక జోనల్ కార్యాలయం ముందు సీ.పీ.ఐ ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. యూ.జీ.డి పనులు తక్షణమే పూర్తి చేసి ప్రమాదాలను నిర్వరించాలని సీ.పీ.ఐ కోరింది. అధికారులు యూ.జీ.డి పనులు చేపట్టడం హర్షణీయమైనప్పటికీ పూర్తి స్థాయి లో పనులు నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జె.స్టాలిన్ మాట్లాడుతూ జీ.వీ.ఎం.సీ అధికారులు తక్షణమే యూ.జీ.డి పనులు పూర్తి చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. అనంతరం గాజువాక జోనల్ కమిషనర్ శ్రీధర్ కు సీ.పీ.ఐ ప్రతినిధి వర్గం వినతి పత్రం అందచేసింది. ఈ కార్యక్రమంలో సీ.పీ.ఐ జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, బి.వెంకట్రావు, టి.సాంబ మూర్తి, నాయకులు కె.ఎన్.ఈశ్వరరావు, ఎం.రమణ, పి.దుర్గారావు, అప్పారి విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన నందకోట ప్రాథమిక పాఠశాల




అనంతగిరి : భీంపోలు పంచాయతీ నందకోట గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా పాడైపోయిందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఈ పాఠశాలలో సుమారు ముప్పై మంది పిల్లలు చదువుకుంటున్నారని తెలిపారు .ఈ పాఠశాలలో తలుపులు కిటికీలు గుమ్మాలు మొత్తం పాడైపోయాయని తెలిపారు ఏ సమయంలోనైనా పాఠశాల శ్లాబ్ పెచ్చులు విరిగి పిల్లలపై పడతాయోనని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.తక్షణమే కొత్త భవనం నిర్మించాలని లేదా పూర్తి మరమ్మతులు చేపట్టాలని ఉన్నతాధికారులకు కోరుతున్నారు.

# పెడల్ ఆర్క్ రీకన్‌స్ట్రక్షన్ శస్త్రచికిత్సతో కాళ్లను పునరుద్ధరించిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు

**- గ్యాంగరిన్‌తో బాధపడుతున్న మధుమేహ రోగి కాళ్లను తొలగించడానికి బదులు పునరుద్ధరణ**

**-పాడైన కాళ్లను పునరుద్ధరించడంలో నైపుణ్యం కలిగిన, భారతదేశంలోనే టాప్-5 ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులలో ఒకరు డాక్టర్ శిబ శంకర్ దలై**





విశాఖపట్నం (ఆరిలోవ): తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సిహెచ్. విశ్వేశ్వర రావు (56)కు మధుమేహం నియంత్రణ కాని స్థితిలో ఉండేది. ఆయన ఎడమకాలికి గ్యాంగరిన్ వచ్చింది. విశాఖపట్నం ఆరిలోవ లో గల మెడికవర్ ఆసుపత్రిలోని ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్టు డాక్టర్ శిబ శంకర్ దలై నేతృత్వంలోని వైద్యనిపుణుల బృందం ఆయన కాలిని తొలగించడానికి బదులు పెడల్ ఆర్క్ రీకన్‌స్ట్రక్షన్ శస్త్రచికిత్సతో కాళ్లను పునరుద్ధరించింది.

15 ఏళ్ల పాటు మధుమేహం నియంత్రణలో లేని వారిలో కనీసం 10 శాతం మందికి మోకాళ్ల దిగువ భాగంలో ఉండే ధమనులకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఈ పరిస్థితి వల్ల గ్యాంగరిన్ లాంటివి తలెత్తి, చివరకు వాళ్ల ప్రాణాలు కాపాడటానికి కాళ్లను తొలగించాల్సి కూడా వస్తుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఇంకా ఇతర రాష్ట్రాలలో చాలామంది రోగులు ఇలాంటి విషమ పరిస్థితులలో విశాఖపట్నంలోని మెడికవర్ ఆసుపత్రికి తరచు వస్తుంటారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు, వ్యాధి విషయాల గురించి డాక్టర్ శిబ శంకర్ దలై మాట్లాడుతూ, "చాలామంది రోగులకు సరైన మందులు వాడితే నయమవుతుంది. కానీ కొందరు మాత్రం వ్యాధి బాగా ముదిరిన తర్వాత ఆసుపత్రికి వస్తారు. పెడల్ ఆర్క్ రీకన్‌స్ట్రక్షన్ అనేది అత్యంత ఆధునిక చికిత్సా పద్ధతి. ఇందులో పాడైన రక్తనాళాలను తెరిచి, వాటిని సరిచేసి మళ్లీ సరైన ప్రాంతంలో పెట్టడం ద్వారా కాలు తీసేయకుండా కాపాడవచ్చు. విశ్వేశ్వరరావు తన మధుమేహాన్ని చాలాకాలం నిర్లక్ష్యం చేశారు. తర్వాత ఆయన ఎడమకాలు బాగా పాడైంది. దాంతో దానికి పెడల్ ఆర్క్ రీకన్‌స్ట్రక్షన్ చేయాల్సి వచ్చింది. నలుగురు సభ్యులున్న కుటుంబానికి ఆయనే ఆధారం. కాలు తొలగిస్తే కుటుంబం మొత్తం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతుంది. అందుకే కాలిని పునరుద్ధరించాలని నిర్ణయించాం. ఇప్పుడు రోగి పూర్తిగా కోలుకున్నారు, ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదు" అని తెలిపారు.

విశ్వేశ్వరరావు 8.9.2020నాడు ఆరిలోవ, మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు 9వ తేదీన శస్త్రచికిత్స చేశారు. పూర్తిగా కోలుకున్న తర్వాత 14వ తేదీన డిశ్చార్జి చేసి ఇంటికి పంపారు. పెడల్ ఆర్క్, వాస్క్యులర్ కనెక్షన్లు మనిషికి, మనిషికి బాగా మారిపోతాయి. శస్త్రచికిత్స విజయవంతం కావాలంటే, వీటిని సరిగా గుర్తించి, ఈ రకాలను ఊహించడం ఇంటర్వెన్షనల్ చికిత్సలలో చాలా ముఖ్యం. మెడికవర్ ఆసుపత్రిలోని వైద్యనిపుణుల బృందం .. రోగి వేగంగా, బాగా కోలుకోడానికి మెడికవర్ ఆసుపత్రి వైద్యనిపుణుల బృందం దీన్ని చాలా సమర్థంగా చేసింది.

## అరకు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షురాలిగా నియమితులైన గుమ్మడి సంధ్యారాణికు అభినందనలు తెలిపిన అనంతగిరి మండల టీడీపీ నాయకులు



అనంతగిరి : అరకు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన గుమ్మడి సంధ్యారాణి మరియు అరకు పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్‌గా నియమితులైన నక్క ఆనంద్‌బాబు కు అనంతగిరి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో...

మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కె.అప్పారావు, జన్ని అప్పారావు జిల్లా ఎస్టి సెల్ వైస్ ప్రెసిడెంట్, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్ జోగులు, అనంతగిరి టీడీపీ మండల వైస్ ప్రెసిడెంట్ సమరెడ్డి దొన్ను, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందాల అరకులోయలో పర్యాటకుల సందడి



అనంతగిరి : అందాల అరకులోయ పర్యాటకుల తాకిడి పెరిగింది. ఆదివారం బొర్రా గృహాలు, డముకు వ్యూపాయింట్, అనంతగిరి కాఫీ తోటలు, కటికి జలపాతం, కాశీపట్నంకి అతిదగ్గరలో కొత్తగా వెలుగులోకి వచ్చి జలపాతం వద్ద పర్యాటకులు సందడి చేశారు. పర్యాటకులు అధికంగా రావడంతో, గాలికొండ, అనంతగిరి, సుంకరమెట్ట, పరిసర ప్రాంతాల్లో కాఫీ తోటలు వద్ద చిరు వ్యాపారులు తెచ్చుకున్నారు. పాసింజర్ రైలు నిలిపివేశారు. ప్రస్తుతం ప్రైవేటు వాహనాల పై పర్యాటకులు రావడంతో అనంతగిరి ఘాట్ రోడ్డులో సందడి చేస్తున్నారు.

# సన్ స్కూల్ లో రక్తదాన శిబిరం



భీమునిపట్నం : కిటిన్‌పేట లో ఉన్న భీమిలి సన్ స్కూల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఇందులో. సన్ స్కూల్, హొటల్ బ్లిస్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ భీమిలి గ్రేటర్, లయన్స్ క్లబ్ భీమిలి కోస్ట్, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, భీమిలి ప్రెస్ క్లబ్, వుయ్ కేర్ యూ, వృక్ష ఫౌండేషన్, మాతృభూమి, ఇతర స్వచ్ఛంద సంస్థ లు కోవిడ్ కారణంగా విస్తృత భద్రతల తో ఈ రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. గత ఆరు నెలలు గా కరోనా వలన లాక్ డౌన్ నేపథ్యంలో బ్లడ్ బ్యాంక్ లలో రక్త నిల్వల కొరత చాలా ఎక్కువగా ఉందని, ఈ సమయంలో నిర్వహించే ఈ శిబిరం ఎంతో ఉపయోగకరమని ఎ ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు . ఇందు లో 92 మంది రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో...

సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్, భీమిలి గ్రేటర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు దుర్గా రామకోటి, చెల్లూరి గౌరీ నాయుడు, కె లావణ్య, కె.రామకృష్ణ, భీమిలి కోస్ట్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎం సూర్య శ్రీనివాస్, రాజేటి బసవ కృష్ణ మూర్తి, , అడిదం కిషోర్, తంబి, వెంపాడ శ్రీనివాసరెడ్డి, కె తేజ, కె. సురేష్, భాష్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జిఓ నెంబరు 17ను రద్దు చేయాలని నిరసన



కొయ్యూరు : సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కొయ్యూరు మండలం మర్రిపాలెం గ్రామంలోభవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి క్లైయిములు చెల్లించకుండా జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని, కార్మికుల సంక్షేమ బోర్డు నుండి 450కోట్లు తీసుకున్న నిధులను సంక్షేమ బోర్డులో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.అప్పలనాయుడు మాట్లాడుతూ కరోనా వైరస్ కారణంగా ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతి నెల 10వేల జీవనభృతి కల్పించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు నుండి గతం మాదిరిగానే సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డు నుండి గతం మాదిరిగానే సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాలకు తీసుకోవడం ఆపాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు ఇతర నిర్మాణ కార్మికులు సంక్షేమం చట్ట ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కోసమే ఖర్చు చేయాలని, ప్రభుత్వం తన అవసరాలకు ఈ నిధులు వాడకూడదని చట్టం స్పష్టంగా చెబుతుందన్నారు.

గత ప్రభుత్వం చంద్రన్న బీమా పేరుతో వెల్ఫేర్ నిధులను వాడినప్పుడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు బి.సత్యనారాయణ, రమణ, అప్పలనాయుడు, బాలకృష్ణ, శారదా, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలంటూ ధర్నా



ఆస్పత్రి వద్ద నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

చోడవరం : చోడవరం పట్టణంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 16 వేల రూపాయలు కనీస వేతనం ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలంటూ సోమవారం ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సంద ర్భంగా సిఐటియు నాయకులతో కలిసి పారిశుద్ధ్య కార్మికులు ధర్నాలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఆసుపత్రిలో ఏళ్ల తరబడి పని చేస్తున్నా కనీస వేతనం కు నోచుకోవడం లేదని, వచ్చిననాటి నుంచి కార్మికులపై మరింత పని భారం పడిందని, ప్రభుత్వం కార్మికులకు అవసరమైన కిట్లు ఇవ్వడం లేదని ఆరోపించారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వరలక్ష్మి, వి.వి శ్రీనివాస్, నాయుడు, కార్మికులు నూకరత్నం, దుర్గారావు, గంగాధర్, కుమారి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని

# విశ్రాంత ఉద్యోగికి గాయాలు



కంచరపాలెం : సీతన్నగార్డెన్స్ సేవ మార్గం వద్ద సోమవారం గుర్తు తెలియని వాహనం డీ కొని విశ్రాంత ఉద్యోగికి గాయాలయ్యాయి. ప్రమాదానికి సంబంధించి కంచరపాలెం ఆర్.ఎస్ మొబైల్ ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మురళీనగర్ ప్రాంతానికి చెందిన షిపియార్డ్ విశ్రాంత ఉద్యోగి జి.నాగేశ్వరావు (66) సోమవారం మద్యాహ్నం 12 గంటల సమయంలో తన ద్విచక్ర వాహ నంపై జాతీయ రహదారి మీదుగా పంజాబ్ హొటల్ కూడలి నుండి మురళీ నగర్ కు వెళ్లేందుకు సీతన్నగార్డెన్స్ వద్ద మలుపు తిరుగు తున్న సమయంలో బిర్లాకుడలి సేవ మార్గం నుండి పంజాబ్ హొటల్ కూడలి వైపుగా వెళ్తున్న గుర్తు తెలియని ద్విచక్ర వాహనం అతడిని బలంగా డీకొంది దింతో అపస్మారక స్థితిలోకి చెరుకున్న నాగేశ్వరావు కి స్థానికులు సపర్యలు చేశారు. విషయం తెలుసుకున్న కంచరపాలెం ఆర్ఎస్ మొబైల్ ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడ్డ వ్యక్తిని 108 సహకారంతో చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరిలించారు.

## బీజేపీ కార్యాలయంలో

# ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పోస్టర్ విడుదల




విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ సమన్వయ సమావేశం జరిగింది. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్ర రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ వార్డు కమిటీలు, పోలింగ్ బూత్ కమిటీలు మరియు శక్తి కేంద్రాల నిర్మాణం వంటి అంశాలపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎం. రవీంద్ర మాట్లాడుతూ వార్డు అధ్యక్షులందరిని త్వరగా వార్డు కమిటీలు, పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లను తయారు చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు నిర్మాణం జరిగితే పార్టీ బలోపేతమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా మన ప్రధానమంత్రి న్రరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, ఎమ్మెల్సీ, ప్రసాద్, ప్రభాకర్, వార్డు అధ్యక్షులు కార్యకర్తలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులను వెంటనే అదుకోవాలి

## తహశీల్ధార్ బి.వి.రాణికి వినతిపత్రం అందజేసిన అగ్రిగోల్డ్ బాధితులు



పరవాడ : మండలపరిసరా ప్రాంతాలు నుండి స్టేట్ అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో అగ్రిగోల్డ్ బాధితులుకు వెంటనే న్యాయం జరగాలి అని కోరుతూ సోమవారము స్దానిక తహశీల్దార్ బివిరాణికి వినతిపత్రము అందజేశారు. ఈ వినతిపత్రము అందజేసిన వారిలో పైల సత్య నారాయణ, బండారు నాగేశ్వరావు, బండారు బాస్కర్‌రావు,పైల నర్సింహ మూర్తి, అప్పారావు, నారాయణరావు, నూక రాజు, గొపి, నరిసింగరావు, అప్పారావు,లోకిరెడ్డి సన్యాశినాయుడు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాస్‌ను విశాఖ అర్బన్ టీడీపీపార్టీ అధ్యక్షుడుగా నియమింపడపై హర్షం

భీమునిపట్నం: విశాఖ జిల్లా గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాస్ ను విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం పై భీమిలి కోర్ కమిటీ మెంబర్, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటానూకరాజు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు కు ధన్యవాదాలు తెలిపారు. పల్లా సింహాచలం తనయుడిగా రాజకీయ అరంగేట్రం చేసి, గాజువాక శాసన సభ్యులుగా తెలుగుదేశం పార్టీ నుండి గెలిచి స్థానిక ప్రజల మన్ననలు పొందిన సహృదుయులు, ప్రజా సంక్షేమమే ద్యేయంగా నిర్విరామంగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న పల్లా శ్రీనివాస్ అనీ అన్నారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొని వస్తారని, తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకొని జిల్లాలో తెలుగుదేశం పార్టీని ఏకతాటిపైకి తీసుకొని వస్తారని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# నాటుసారా జోలికి వెళ్లవద్దు

## గొలుగొండ ఎస్సై నారాయణరావు



మాట్లాడుతున్న గొలుగొండ ఎస్సై నారాయణరావు

గొలుగొండ : నాటుసారా జోలికి వెళ్లి జీవితాలను పాడు చేసుకోవద్దని గొలుగొండ ఎస్సై నారాయణరావు సూచించారు. ఆదివారం రాత్రి గొలుగొండ మండలం అమ్మపేట గ్రామంలో మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నాటుసారా తాగడం వల్ల అనేక మది అనారోగ్యంకు గురవుతున్నారన్నారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతుందని చెప్పారు. దీన్ని గుర్తించి అది గ్రహించి మద్యానికి దూరంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలకి పోలీసు వారి నుంచి ఏ అవసరం వచ్చినా వెంటనే సంప్రదించాలని సూచించారు.

# దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు




గాజువాక: ఈ నెల 24వ తేదీన హౌసింగ్ బోర్డ్ బస్ స్టాప్ వద్ద సురాజ్ నహి,నిరంజన్ నాయక్ లపై అదే ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, సంతోష్ లతో పాటు దుర్గవాని పాలెం నకు చెందిన పృద్వీలు దాడికి పాల్పడిన వారిపై న్యూపోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి,రిమాండ్ కి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..... న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ పరిధి 76వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ డైరీ కాలనీకి చెందిన సూరజ్ నాహి పెద గంట్యాడ ఆటోనగర్ హేమాద్రి కెమికల్ లో పని చేస్తున్నాడు. ఈ నెల 24 వ తేదీన ఉదయ సుమారు 8:30 ప్రాంతంలో తన స్నేహితుడు నిరంజన్ నాయక్ తో కలిసి డ్యూటీ కి వెళ్తున్నాడు. హౌసిం గ్ బోర్డు కాలనీ బస్ స్టాప్ వద్దకు వచ్చే సరికి ఇదే ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, సంతోష్ లతో దుర్గవాని పాలెం కు చెందిన పృథ్వీ అనే నలుగురు యువకులు అక్కడకు వచ్చి మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తూ బెదిరించారు. డబ్బులు ఇవ్వక పోవడంతో సూరజ్ మొఖం పై పిడు గుద్దులు గుద్దారు. దీంతో పక్కన ఉన్న సూరజ్ స్నేహితుడు నిరంజన్ అడ్డుకోవడం తో అతన్ని కూడా కొట్టడంతో అక్కడ నుండి పారి పోయి సూరజ్ భార్యకు విషయం చెప్పాడు. పరుగులు పెడుతూ వచ్చిన భార్య మంజు నేహి మొకం పై పిడుగులు వర్షం కురిపించారు. దీంతో భార్య భర్తల ఇద్దరు పూర్తిగా గాయపడ్డారు. సూరజ్ దగ్గర ఉన్న పరసు లాక్కొని అక్కడ నుండి పారిపోవడంతో వెంటనే భాదితులు ఇద్దరు న్యూ పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దింతో రంగంలోకి దిగిన న్యూ పోర్టు పోలీసులు కేసు నమోదు చేసారు. పవన్, పృద్వి లను రిమాండ్ కి తరలించినట్లు,మిగిలిన వారిలో ఒకరు మైనర్ ,మరొకరు కోవిడ్ బాధితుడు అని, ఈ సంఘటన లో తప్పుడు ప్రచారం చేస్తున్న ఒక వ్యక్తి పై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోబోతున్నట్లు న్యూపోర్ట్ సిఐ పైడపు నాయుడు తెలిపారు.

## నల్లగొండమ్మతల్లి ఆలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు

నాతవరం : నాతవరం ఎస్సై రమేష్ ఆదేశాల మేరకు తాండవ జలాశయం వద్ద గల నల్లగొండమ్మ తల్లి ఆలయంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు చెప్పారు. గత కొన్ని రోజులుగా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ఎస్సై రమేష్ నిర్వాహకులను పిలిచి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడంతో వీటిని ఏర్పాటు చేశామని తెలిపారు.

# 20 లీటర్ల నాటుసారా పట్టివేత



కొయ్యూరు : కొయ్యూరు మండలం చింతలపూడి గ్రామంలో 20 లీటర్ల నాటుసారాను పట్టుకున్నామని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర అన్నారు. గ్రామంలో దాడులు నిర్వహించి 20 లీటర్ల నాటుసారాతో పాటు కొండొజి గంగరాజు, కొండొజి అప్పారావు, లింగేటి లక్ష్మణరావు, లింగేటి కళ్యాణం అను నలుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద 20 లీటర్ల సారాను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.

# అవినీతి ఆధార్ కార్డులు పూర్తిగా రద్దు చేయాలి

**- అసలు దోషులపై చర్యలు తీసుకోవాలి**

**- తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆందోళన**




దేవరాపల్లి : అధికార పార్టీ నాయకులు అండతో ఆధార్ కార్డులో వయస్సులు మార్పిడి చేసిన కార్డులను పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. సంక్షేమ పథకాలు కోసం తప్పుడు ఆధార్ కార్డులతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఎం కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.అంతకు ముందు భగత్ సింగ్ జయంతి జరిపారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి రాజు మాట్లాడారు. దేవరాపల్లి మండల కేంద్రంలో అడ్డగోలుగా ఆధార్ మార్ఫింగ్ కేసులో ముగ్గురు వ్యక్తులు దొరుకుపోయిన తాము పిర్యాదు చేయడం వలనే దర్యాప్తు జరిగిందని వైసీపీ నాయకులు ప్రకటనలు చేయడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఆధార్ కార్డుల్లో వయో పరిమితిల్లో మార్పులు చేసుకోని పెన్షన్లు, రాజన్న చేయాత పథకాల్లో కుంభకోనాలుకు పాల్పడ్డారని ఆరోపించారు. వి. మాడుగుల నియోజకవర్గం పరిధిలోని కె. కోటపాడు. దేవరాపల్లి. చీడికాడ మండలాల్లో తమపార్టి కార్యకర్తలకు చెందిన వారే అత్యధిక మంది వయస్సు తక్కువ ఉన్నవారికి ఆధార్ కార్డుల్లో వయస్సు ఎక్కవగా మార్చుకోని అడ్డగోలుగా పింఛన్ లుతో పాటు జగనన్న చేయూత పథకాలను పోందుతూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. వయో పరిమితుల్లో మార్పులు చేసి అసలైన పేదలకు, అర్హులైన వారికి పెన్షన్లు అందకుండచేసి వారి కార్యకర్తలుకు మాత్రమే పెన్షన్లు అందేవిదంగా చూస్తున్నారని ఆరోపించారు. ఆధార్ కార్డుల్లో వయో పరిమితులు మార్పులు చేసుకోని, ఇటువంటి నీచమైన పనులుకు పూనుకోవడం సిగ్గుచేటని అన్నారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్ర మంతట ఇదే పరిస్థితి ఉందన్నారు నిజంగా వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి వరకు మంజూరు చేసిన తప్పుడు ఆధార్ కార్డులు అన్ని రద్దు చేయించి నిజాయితీని నిరుపించుకోని మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని అన్నారు. వయో ప రిమితులు మార్పులు విషయంలో విజెలేన్స్ అధికారులు రాజకీయ వత్తుళ్లుకు తలొగ్గ కుండా నిష్పక్ష పక్షపాతంగా దర్యాప్తు జరిపి మిగిలిన దోషులను కఠినంగా శిక్షించాలని, అవి నీతిని అంతం చేయాలని చేసి. ప్రజాస్వామ్యన్ని రక్షించాలని కోరారు. ఈ కార్య క్రమంలో చీడికాడ మండల కార్యదర్శి రోంగలి దేమునాయుడు, గిరిజన సంఘం నాన్ షేడ్యూల్డ్ ఎరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. నరసింహమూర్తి, బి,టి దొర, సిహెచ్. చంద్రరావు, డి. దాసు, పి. నూకాలు, జి. దేముడు కె.ఈశ్వరరావు, పి అప్పలరాజు, దొప్పి సోమయ్య, ఇరట ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ పైకి దూసుకుపోయిన ఆటో



కంచరపాలెం : మర్రిపాలెం బి.ఆర్.టి.ఎస్ రహదారి డివైడర్ పైకి ఆటో దూసుకు పోయింది. ఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి.

సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కంచరపాలెం నుండి బి.ఆర్.టి.ఎస్ రహదారి మీదుగా ఎన్ .ఏడీ కూడలి వైపుగా వెళ్తున్న ఆటో మర్రిపాలెం రైల్వే స్టేషన్ రోడ్ వద్దకి వచ్చేసరికి ఒక్కరిగా అదుపు తప్పి డీవైడర్ పై నుండి దూసుకుపోతూ రహదారి సమీపంలో నిలిపి వున్న తోపుడుబండి, ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీ కొని బోల్తాపడింది. ప్రమాద సమయంలో ఆటో లో ఐదుగురు ప్రయాణికులు ఉన్నారు.

అదృష్టవశాత్తూ ఎవరికి ప్రాణహాణి లేకపోవటంతో అంత ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ట్రాఫీక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు.

# బీసీ క్రిమీలేయర్ ఆదాయ పరిమితి పెంపు హర్షణీయం




విశాఖపట్నం : జాతీయ వెనుకబడిన కులాల క్రీమీ లేయర్ వార్షిక ఆదాయ పరిమితిని ప్రస్తుతమున్న 8లక్షల రూపాయల. నుంచి, 12లక్షల రూపాయలకు పెంచుతూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని జాతీయ బీసి ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం విశాఖపట్టణంలోని పెదవాల్తేరు లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం చుక్కలనంటడంతో జీవన వ్యయం బాగా పెరిగిందని, ఇటువంటి పరిస్థితుల్లో ఇంతవరకు 8లక్షలు రూపాయలుగా ఉన్న వార్షిక ఆదాయ క్రీమీ లేయర్ పరిధి వల్ల సామాన్య ప్రజలు రిజర్వేషన్ సదుపాయాలు పొందలేక పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము తమ సంఘం తరపున కేంద్రంలోని నీతి ఆయోగ్ కు, కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసిన పిమ్మట వారు వాస్తవ పరిస్తితులను పరిశీలించి బీసీ క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచుతూ మంచి నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 1990వ సంవత్సరంలో కేంద్రంలోని నాటి వీపీ సింగ్ ప్రభుత్వం దేశంలోని బీసీ లవెనుకబాటు తనాన్ని గుర్తించి విద్యా, ఉద్యోగాల్లో బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దశ్యంతో మండల్ కమిషన్ సిఫార్సులను ఆమోదించి, అమలు చేసిందన్నారు. అయితే వాస్తవానికి దేశంలో బీసీలు 50 శాతం పైగా ఉన్నారని, అందువల్ల జనాభాకి తగిన శాతం రిజర్వేషన్లు పొందలేక బీసీలు అన్నిరంగాల్లో నష్టపోతున్నారన్నారు.

అందుకే ప్రస్తుతం దేశంలో బిసి కులాల జనగణన పక్కాగా నిర్వహించి అందుకు తగినట్లుగా రిజర్వేషన్లు పెంచమని తాము ఈ నెల 25వ తేదీన ఎన్ బీసీ కమిషన్ చైర్మన్ భగవాన్ లాల్ సహని నికలిసి విజ్ఞపన పత్రం ఇచ్చామన్నారు.. బీసీ కులాల జనగణన నిర్వహించకపోతే దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చూడతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏపి రాష్ట్ర ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు మాట్లాడుతూ రాష్టంలో త్వరలో రాష్టస్థాయి కమిటీని నియమిస్తామన్నారు.

ఈ విలేకర్ల సమావేశంలో ఎన్ బీసీ ప్రజాసంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పల్లి శ్రీనివాసులు నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాకర్ల రాజారావు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్ట మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గొడ్డు కన్నారావు, వి.హనుమంతరావు, వడిసెల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి నూతన ఉపాధ్యాయులు

**ఎమ్ఈఓ సి.ఆర్.కె.దేవరాయల్**



చ్యుతాపురం : డిఎస్ సి 2018 కి ఎంపికైన అభ్యర్థులను మండలానికి కేటాయించడంతో నూతన ఉపాధ్యాయులు రావడం ఆనందంగా ఉందని ఎమ్ఈఓ సిఆర్ కె దేవరాయల్ అన్నారు. డిఎస్ సి 2018 కి ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు ఆయన సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు భోగాపురం, మడుతూరు, తమ్మయ్యపేట, ఖాజీపాలెం పాఠశాలలకు ఒకొక్కరు చొప్పున నియామకం అయ్యారన్నారు. చిత్తశుద్ధి, బాధ్యతతో వ్యవహరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని నూతన ఉపాధ్యాయులుకు సూచించారు. ఈ కార్య క్రమంలో అంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి మోటూరు త్రినాథ స్వామి, మోబిన్ పాతిమా బేగం, సరళా దేవి, గాలి రమేష్, పట్నాల నాగేశ్వరరావు, నక్కా అప్పలనాయుడు, మణికుమార్, ఎంఐఎస్ సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# దేవాలయాలకు రక్షణ కల్పించాలి

ఐక్య కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారా పిన్ని చంద్రశేఖర్





అనకాపల్లి : రాష్టంలో ఉన్న అన్ని మతాల ప్రార్థన మందిరా లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఎస్సీ ఎస్టీ బిసి ఓసి మైనార్టీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారపిన్ని చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో గొలగాం పంచాయితీ తలారి వాని పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టంలో లో హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులను తమ వేదిక ఖండిస్తున్నట్లు తెలిపారు ఈ దాడులకు రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలని కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయని దీని పర్యవసానం మతసామరస్యం దెబ్బతిని ప్రమాదం వుందన్నారు. అన్ని మతాలు కులాలకు చెందిన వారంతా ఐక్యంగా ఉండాలనే తమ వేదిక అభిమతమని రాజకీయ పార్టీలకు అతీతంగా వేదిక పనిచేస్తుందన్నారు ఇటీవల రావికమతం మండలం లో జరిగిన దళితుల గ్రామ బహిష్కరణ వంటి ఘటనలు పునరావృతం కాకుండా అందరం ఒకటే అని చాటి చెప్పేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. హిందూ దేవాలయాలు చర్చిలు మసీదుల వద్ద ప్రభుత్వాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి భద్రతను పర్యవేక్షించాలని అని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు లంబ శ్రీనివాసరావు, రూరల్ జిల్లా అద్యక్షుడు పిల్లల నాగేశ్వరరావు, అనకాపల్లి కన్వీనర్ పల్లెల గణేష్, మండల అద్యక్షుడు బాధపు హరికృష్ణ, కార్యదర్శి కల్లేపల్లి సంతోష్, బొడ్డేడ రామచంద్రరావు, జాన్‌పీటర్, పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర అద్యక్షునిగా ఎన్నికైన నారపిన్ని చంద్ర శేఖర్‌ని సత్కరించారు. అలాగే జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.

# జాతీయ స్థాయి యోగ పోటీ విజేత

## గొంతిన లయవర్ధన్ కు ఘన సత్కారం

ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరింతమంది గ్రామీణ యోగా విద్యార్థులను తయారు చేస్తా

- చోడవరం పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు పుల్లేటి సతీష్



గొంతిన లయ వర్ధన్ను సత్కరిస్తున్న ప్రముఖులు

చోడవరం : ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన ఆల్ ఇండియా లెవెల్ ఆన్లైన్ యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఏడో స్థానంలో నిలిచిన యోగ విద్యార్థి గొంతిన లయ వర్ధన్ను ఆదివారం ఘనంగా సత్కరించారు. పతంజలి యోగా గురువు సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పిల్లల వైద్య నిపుణులు, రాష్ట్రస్థాయి యోగా క్రీడాకారుడు రేపాక వెంకట బంగారు కృష్ణ, డాక్టర్ కే సతీష్ కుమార్, రిటైర్డ్ ఎమ్మార్వో రామారావు , వివిధ ప్రముఖుల చేతుల మీదగా లయ వర్ధన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యోగా గురువు సతీష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎంతోమంది నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు ఉన్నారని, వారిలో ప్రతిభా పాటవాలను గుర్తించి తీర్చిదిద్ది తే మరింతమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు.

ఇటీవలే యోగాను గుర్తించి క్రీడల విభాగంలో చేర్చడం జరిగిందన్నారు. ముఖ్యంగా చదువుకున్న విద్యార్థులు యోగా అభ్యసించడం ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు, మానసిక వికాసం తో పాటు వివిధ స్థాయిల్లో జరిగే పోటీలలో కూడా పాల్గొనవచ్చని, తద్వారా క్రీడా కోటాలో ఉద్యోగం పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వము యోగాను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతంలో యోగా సెంటర్లు నెలకొల్పేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు పప్పల రమణమూర్తి, పసుమర్తి అశోక్, భాగ వల్లి గణేష్, పూసర్ల సతీష్, నానాజీ, గోపి, వెంకట్రావు, ఈశ్వర్ రావు, సూర్య నారాయణ తో పాటు లయ వర్ధన్ తల్లిదండ్రులు సూర్యనారాయణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులు, గురువు బుల్లెట్ సతీష్ తో జాతీయ యోగా పోటీ విజేత గొంతిన లయ వర్ధన్

# నాడులోనే ఉన్నారు - నేడుకి ఎప్పుడు వస్తారు?

**ఐటీడీఏ పి.ఓ డా.వెంకటేశ్వర్ సలిజామల**



పాడేరు : మనబడి నాడు నేడు లో రూ.104 కోట్లతో పాఠశాలల ఆధునీకరణ పనులు చేపట్టామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి డా.వెంకటేశ్వర్ సలిజామల పేర్కొన్నారు. సోమవారం మనబడి నాడు నేడు పనులపై ఇంజనీరింగ్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఏజెన్సీలో 33 శాతం మాత్రమే పనులు జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల రూపురేఖలు మార్చి సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు నాడు నేడు కాన్సెప్ట్ అర్థం చేసుకుని ,హెచ్ ఎంలు, ఇంజనీరింగ్ అధికారులు ,సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వచ్చే సోమవారం హెచ్ ఎంలు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. నిధులు సక్రమంగా వినియోగించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాని జి.కె.వీధి ,అరకులోయ, చింతపల్లి ఏపీఓ లకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. జి.మాడుగుల మండలంలో తక్కువమంది లేబర్ పనులుచేస్తున్నారని జి. మాడుగుల ఏ.పీఓ కు ఎంపిడిఓ కు షోకాజ్ నోటీస్ జారీచేశారు. ఏజెన్సీలో రూ.1.82కోట్లు సస్పెండ్, రెజెక్టు చెల్లింపులు వెంటనే కూలీలకు చెల్లించాలని ఆదేశించారు. వచ్చే వారానికి మండలంలో 10వేల మంది కూలీలు పని చేయకపోతే ఫీల్డ్ అసిస్టెంట్లు ను తొలగిస్తామని హెచ్చరించారు. ఆ తరువాత ఉపాధి హామీ కన్వర్జెన్స్ తో జరుగుతున్న రైతుభరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం, వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్కులు,ప్రహరీగోడలు, అంగన్వాడీ భవన నిర్మాణపు పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. వచ్చే శుక్రవారం నాటికి చేయవలసిన పనులు పురోగతి, ఖర్చులపై లక్ష్యాలను నిర్దేశించారు. అనంతరం ఆటవిహక్కు పత్రాల పంపిణీ పై తహసీల్దార్ లతో సమావేశమయ్యారు. అక్టోబర్2 నాటికి పట్టాలు పంపిణీకి సిద్ధంకావాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఈ ఈ కె.వి.ఎస్.ఎన్ కుమార్ ,పి.ఆర్.ఈఈ ఆర్.కె.భాస్కర్, పి ఐ యు ఈ శ్రీనివాసరావు పీఆర్ డి ఈ కొండయ్య పడాల్ ,ఎస్ ఎం ఐ డి ఈ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే మానవాళికి శ్రీరామరక్ష!

- నాణ్యమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి అందించడం ప్రభుత్వాల బాధ్యత పర్యావరణానికి హాని జరిగితే ప్రశ్నించే హక్కు ప్రతీ ఒక్కరికి ఉంది
- పర్యావరణ పరిరక్షణలో న్యాయస్థానాల పాత్ర అనిర్వచనీయం
- జనసేన పార్టీ "మన నుడి -మన నది" కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ

విశాఖసిటీ : పర్యావరణ కాలుష్యం కారణంగా గాలి, నీరు, ప్రకృతి వనరులు విషతుల్యంగా మారుతున్నాయని... దీనివల్ల మహమ్మారి కోవిడ్ లాంటి వైరస్లు విజృంభించి లక్షలాది మంది ప్రజలు రోగాలబారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ గోపాల గౌడ గారు ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలపైనా, అధికారులపైనా, న్యాయవ్యవస్థపైనా ఉందని అయితే పర్యావరణానికి ముప్పు వాటిల్లినప్పుడు ప్రజలు సైతం స్పందించే హక్కును రాజ్యాంగం ప్రతీ ఒక్కరికీ కల్పించిందని శ్రీ గోపాల గౌడ గారు అన్నారు. ఇందుకోసం న్యాయవ్యవస్థ పలు తీర్పుల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే అంశాన్ని తెలియచేస్తూనే ఉందని ఆయన అన్నారు. స్టాక్ హోమ్ లో 1972 సంవత్సరంలో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో మొట్టమొదటిసారిగా వాతావరణ కాలుష్యం కారణంగా జరుగుతున్న అనర్థాలను చర్చించి చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తించారని... తదనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ పరిరక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించాయని...

కానీ ప్రకృతిని పరిరక్షించడంలో ఇంకా ఎన్నో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని శ్రీ గోపాల గౌడ గారు అభిప్రాయపడ్డారు. 'రాష్ట్ర ప్రభుత్వంపై చట్టపరమైన బాధ్యతలు, ప్రకృతిని దాని వనరులను పరిరక్షించాల్సిన పౌరుల బాధ్యత' అనే అంశంపై జనసేన పార్టీ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ప్రజల న్యాయమూర్తిగా గుర్తింపు పొందిన శ్రీ గోపాల గౌడ గారు పాల్గొని సహజ వనరుల ప్రాముఖ్యత, దాని పరిరక్షణ అవసరాలపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. ఈ వెబినార్ కార్యక్రమానికి జనసేన ప్రధాన కార్యదర్శి (పర్యావరణం) శ్రీ బొలిశెట్టి సత్య గారు సమన్వయకర్తగా వ్యవహరించారు. అన్ని జిల్లాల నుంచి ఈ ఆన్లైన్ కార్యాక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో వాతావరణ సమతుల్యత సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తమ సందేహాలను వెలిబుచ్చి సమాధానాలు తెలుసుకున్నారు. జనసేన పార్టీ 'మన నుడి -మన నది' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించడం ముదావహమని అందుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, పార్టీ నాయకులకు శ్రీ గోపాల గౌడ అభినందనలు తెలియచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈ ఏడాది మే 7న జరిగిన విశాఖపట్నంలోని ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటనకు ప్రధాన కారణం- పర్యావరణాన్ని విచ్చలవిడిగా నాశనం చేయడమే. అందువల్లే ఈ పెనుప్రమాదం చోటు చేసుకుంది. కాలుష్యం కోరల్లో చిక్కుకున్న తాజ్ మహలను కాపాడేందుకు చర్యలు చేపట్టిన విధంగా ఎల్జీ పాలిమర్స్ సంఘటనలోని బాధితులకు నష్టపరిహారం అందించాలని ఇందుకోసం రూ 100 కోట్ల నిధిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మెహతా వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు విశాఖ దుర్ఘటనకు వర్తిస్తుందని" శ్రీ గోపాల గౌడ అన్నారు. దేశంలో వాతావరణ సమతుల్యత దెబ్బ తింటోందని... దీనికి ప్రధాన కారణం ప్రకృతి వనరులను యధేచ్ఛగా వినియోగించడంమేనని... మానవ జీవితం అడవులు, ఎడారులు, పచ్చదనంపైనే ఆధారపడి ఉందని.. జీవించి ఉన్న, జీవించి లేని రెండు అంశాలపైన సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని అయన అన్నారు. నాణ్యమైన తాగు నీరు, స్వచ్ఛమైన గాలి అందించడం ప్రభుత్వాల బాధ్యతని, వీటిని విస్మరించినప్పుడు కోవిడ్ లాంటి మహమ్మారి మానవాళికి ముప్పు కలిగిస్తుందని అన్నారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత కేవలం పాలకులకు, అధికారులకు, న్యాయస్థానాలకు వదిలేయటం సరికాదన్నారు. పర్యావరణానికి హాని జరిగితే ప్రశ్నించే హక్కును రాజ్యాంగం ప్రతీ ఒక్కరికీ కల్పించిందని.. తాము ఏ ప్రాంతం వారైనా... ప్రకృతికి హాని జరిగినప్పుడు గొంతెత్తి నినదించాలని శ్రీ గోపాల గౌడ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించే క్రమంలో సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులు వెల్లడించిన పలు తీర్పులను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రకృతికి హాని జరిగినప్పుడు న్యాయస్థానాల పాత్ర అనిర్వచనీయమని... పర్యావరణ పరిరక్షణే మానవాళికి శ్రీరామరక్ష అని ఇందుకోసం ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా వ్యవహరించి మన నదులు, కుంటలు, సెలయేళ్లు, తటాకాలు, అటవీ సంపదను, వన్యప్రాణులను, అంతరించుకుపోతున్న అడవి జంతువులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల ఏర్పాటుతో శబ్ద కాలుష్యం, గాలి కాలుష్యం ఏర్పడుతోందని... దీని కారణంగా ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అభివృద్ధి జరగాలని.. అంతేగాని ప్రకృతిని నాశనం చేయడం ద్వారా జరిగే అభివృద్ధి ప్రపంచ వినాశనానికి దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత చట్టసభలు సైతం వాతావరణ పరిరక్షణకు పలు చట్టాలను 1974, 1972, 1980, 1981 సంవత్సరాలలో తెచ్చాయని... ఐక్యరాజ్యసమితి డిక్లరేషన్ల మేరకు ఈ చట్టాలను ఆమోదించి అమలుచేయటం జరిగిందని అన్నారు. ఈ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఇటీవల ఆర్థిక ప్యాకేజి లో భాగంగా కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారని.. దీనివల్ల గ్రామీణ ప్రజలు వంటచెరుకు కోసం చెట్లను నరికే అవసరం తగ్గుతుందని తెలిపారు. అయితే ఉజ్వల పథకం క్రింద ఎల్పీజీ పథకాన్ని తీసుకున్న వారిలో 25 శాతం మంది ఆర్థిక పరిస్థితుల కారణంగా రెండో సిలిండర్ ను బుక్ చేసుకోవడం లేదని.. దీనివల్ల పర్యవరణానికి హాని జరిగే ప్రమాదం లేకపోలేదని శ్రీ గోపాల గౌడ అన్నారు.

మాది కడప జిల్లా అంటూ బెదిరిస్తున్నారు ఈ సందర్భంగా జనసేన ప్రధాన కార్యదర్శి (పర్యావరణం) శ్రీ బొలిశెట్టి సత్య గారు మాట్లాడుతూ విశాఖ జిల్లా అనకాపల్లి నియోజకవర్గంలోని మాకవరం గ్రామ ప్రజలు స్వచ్ఛమైన తాగునీరు కలుషితమై నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాలుగువేల జనాభా ఉన్న ఈ గ్రామంలో దాదాపు 9 క్వారీలు ఏర్పాటు చేయడంతో దగ్గరలోని జలపాతం పూర్తిగా కలుషితమైపోయింది. ఒకప్పుడు పచ్చని పొలాలతో పచ్చగా ఉండే ఈ గ్రామ ప్రజలు నేడు గుక్క నీటి కోసం అర్రులు చాస్తున్నారు. దీనిపై ప్రశ్నించిన ప్రజలతో ఆ క్వారీ యజమానులు తమది కడప జిల్లా అని బెదిరిస్తున్నారని వివరించారు. దీనిపై కోర్టులో పిల్ వేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వివరించారు. అలాగే.. కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్ ముంపు ప్రాంతాల ప్రజలు నీటి ముంపుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రాజెక్టు రెండవ ఫేజ్ లో నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండానే 15 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో వారి గ్రామాలు జలమయం అయ్యాయని వివరించారు. దీనికి సంబంధించిన కేసును వచ్చేనెల 7 కు కోర్టు వాయిదా వేసిందని అన్నారు. నన్నయ్య విశ్వవిద్యాలయంకు చెందిన ప్రొఫెసర్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని గోపాల గౌడ ప్రసంగాన్ని తెలుగులోనికి అనువదించారు.

## స్పందన కార్యక్రమానికి 136 వినతులు

### - జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి



శ్రీకాకుళం : స్పందన కార్యక్రమానికి 136 వినతులు వచ్చినట్లు జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన విభాగంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖకు చెందినవి 36 కాగా, పౌర సరఫరాల శాఖకు సంబంధించినవి 16 మరియు ఇతర శాఖలకు సంబంధించిన వినతులు 84 వచ్చినట్లు డి.ఆర్.ఓ. తెలిపారు.

కరోనా నేపథ్యంలో ప్రజలు జిల్లా ప్రధాన కేంద్రానికి రాకుండా ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా వినతులు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఫోన్ చేసి 136 మంది తమ ఫిర్యాదులను తెలియజేసారని చెప్పారు. వాటి వివరాలు ఇలా శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా రోడ్ నుండి సి.హెచ్.సూర్యారావు ఫోన్ చేసి మాట్లాడుతూ తాను జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసానని, తనకు ఇంత వరకు సదరు పథకం అందలేదని, సత్వరమే తనకు సదరు పథకాన్ని అందించి ఆదుకోవాలని ఫిర్యాదు చేసారు. పలాస మండలం హిమగిరి గ్రామం నుండి సవరాయి బరి మాట్లాడుతూ తనకు రెండు కాళ్ళు పనిచేయడం లేనందున తనకు ట్రైసైకిల్ మంజూరు చేయవలసినదిగా కోరారు.

జలుమూరు నుండి పార్వతీశ రావు, ఫోన్ చేసి మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డు కలిగివున్న వారికి ముఖ్యమంత్రి వెయ్యి రూపాయలు ఇస్తున్నారని, తనకు తెల్ల రేషన్ కార్డు వున్నందను మంజూరు చేయాలని కోరారు.

జలుమూరు నుండి తంగుడు లక్ష్మి, తనకు వై.ఎస్.ఆర్. చేయూత మంజురు చేయాలని కోరారు.

నరసన్నపేట నుండి డి.సంతోష్ కుమార్ ఫోన్ చేస్తూ, ప్రభుత్వఉన్నత పాఠశాలలో వంట చేస్తున్న మహిళ రెండు ప్రాంతాలలో పింఛను తీసుకుంటున్నదని ఫిర్యాదు చేసారు. శ్రీకాకుళం పి.ఎన్.కాలనీ నుండి టి.రవికుమార్ ఫోన్ చేస్తూ,మురుగుకాలవ లోకి పంట పొలాల నీరు కలవడం వలన రోడ్డు పైకి నీరు ప్రవహిస్తున్నది, తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. శ్రీకాకుళం మండలం చాపురాం గ్రామం నుండి బి.ప్రసాదరావు ఫోన్ చేసి మాట్లాడుతూ, ద్వారకానగర్, తిలక్ నగర్ కాలనీలలో మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలన్నారు. నందిగాం మండలం ఆనందపురం గ్రామంలో బి.అన్నపూర్ణ ఫోన్ చేస్తూ, తాను అంగన్ వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్నానని, కేంద్రంలో టీచర్ రిటైర్ అయినందున తనకు టీచరుగా పదోన్నతి కల్పించాలని కోరారు.

శ్రీకాకుళం మండం అక్కుపల్లి నుండి బైరి నాగమ్మ, తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు. కొత్తూరు మండలం మాతల నుండి డి.రాధాప్రసాద్ రావు మాట్లాడుతూ, మాతల పంచాయితీ పానుగొటి గ్రామం వద్ద సర్వే నెం.280 నుండి అలైన్ మెంట్ చేయడం వలన భారీ జలాశయం ఏర్పడిందని, దానిని తొలగించాలని కోరారు.

రాజాం మండం గార్రాజు చీపురుపల్లి గ్రామం నుండి పి.పార్వతి ఫోన్ చేస్తూ తమ గ్రామంలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. పాలకొండ నుండి రామినాయుడు ఫోన్ చేస్తూ తనకు 2020 సం. నుండి పింఛను ఆగిపోయనందున తనకు పింఛను పునరుద్ధరించి మంజూరు చేయవలసినదిగా కోరారు.

జి.సిగడాం మండలం టంకాల దుగ్గివలస నుండి ఎస్.గోపాల నాయుడు ఫోన్ చేస్తూ, మంచి నీటి సరఫరా తమ గ్రామం వరకు అందించాలని కోరారు.

కంచిలి మండలం నుండి ఐ.కృష్ణారావు ఫోన్ చేస్తూ, రెండు లారీల యూరియా సరఫరా చేసి, యూరియా కొరత తీర్చవలసినదిగా కోరారు. మిలియాపుట్టి నుండి ఎం.శ్రీనివాసాచారి ఫోన్ చేస్తూ, మండలంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కోరారు.సారవకోట నుండి డి.కమల, కరోనా సంరక్షణ నిమిత్తం కుట్టిన 300 మాస్కులకు పారితోషికం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ డి.అప్పారావు, గ్రీవియన్స్ సెల్ సూపరెంటెండెంట్ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుక



గాజువాక : నియోజకవర్గం 65వవార్డు సంజీవ్ కాలనీ వార్డ్ జనసేన, బీజేపీ బలపర్చిన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి రత్న ఆధ్వర్యంలో భగత్ సింగ్ 113 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం రెయ్యి రత్న మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసు 23 సం"లకే దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడని అన్నారు. ఆయనే స్ఫూర్తి గా జనసేనాపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశ స్వాతంత్ర కోసం పోరాటం చేసిన వారి పేర్లను పార్టీలో విభాగాలు ఏర్పాటు చేసిన ఒకే ఒక్క నాయకుడు పవన్ కళ్యాణ్ అని, అలాగే స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ గారి జయంతి నేటికి కూడా మనం జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు.

భగత్ సింఘ్ స్ఫూర్తి చచ్చిపోలేదు మిత్రమా...మీ త్యాగం వృధాకాలేదు..ఈ పీడిత అప్రజాస్వామిక పాలనలో ప్రజలను రక్షించడానికి ఇంకా ఈ దేశంలో మీరు నింపిన విప్లవ కాండ మా యువతలో రగులుతూనే ఉంది మనోభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మజ్జి వాసు పీస్ నాయుడు, ఢిల్లీ రమేష్ దేవరాజ్, చిరంజీవి, సంతోష్, శ్రీను, చక్రి, వీరమహిళలు వనజ, నాగరత్నం, భారతి,లలిత, కళ, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న కాకినాడ టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేకట సత్య నారాయణ స్వామివార్ని కాకినాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తూర్పుగోదావరి జిల్లా మాజీ చైర్మన్ జ్యోతుల. నవీన్ మరియు మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు కుటుంబ సమేతంగా సోమవారం సత్య దేవుడ్ని దర్శించు కున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ పార్లమెంటు పరిధిలో గల నియోజక వర్గం ఇంఛార్జిలను మర్యాద పూర్వకంగా కలిసేటువంటి కార్యక్రమం నేటి నుండి జరుగుతొందని, ఈ కార్యక్రమం ద్వారా తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులను మరియు కార్య కర్తలను కలిసి పార్టీ బలో పేతానికి, కార్యాచరణ కు సన్నాహాలు జరుగుతాయని వారు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ నాయకులు కొమ్ముల. కన్నబాబు,పైల సుభాష్ చంద్రబోస్,వెన్న శివ, రాజాల. చిట్టిబాబు, సరమర్ల మధుబాబు, బండారు సురేష్, రాయి. శ్రీనివాస్, కీర్తి సుభాష్, పాలం చిన్న, ఇనకోటి. వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 11 నుంచి శ్రీ సత్యదేవుని ఆన్‌లైన్ వ్రతాలు

### - వ్రతం టికెట్ ధర రూ.1,116/-గా నిర్ణయం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో అక్టోబర్ 1 నుంచి ఆన్ లైన్ వ్రతములు ప్రారంభి స్తున్నట్టు ఆలయ ఈవో వేంద్ర త్రినాధ రావు తెలిపారు. వ్రతం టికెట్ ధరను రూ.1,116/-గా నిర్ణయించా మన్నారు. శ్రీ సత్య దేవుని సన్నిధికి రాలేక వ్రతం నిర్వహించు కోవాలనే భక్తుల కోసం ఆన్ లైన్ వ్రతాల పేరుతో నూతన సేవ ను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు ఆన్ లైన్ ద్వారా రుసుము చెల్లిస్తే శ్రీ స్వామి వారి సన్నిధిలో పాత కళ్యాణ మండపం లో సిద్ధం చేస్తున్న స్టూడియో నుంచి యూట్యూబ్ లింకు ద్వారా ఇక్కడ పురోహితులు స్వామి వారి వ్రత ప్రక్రియ చేస్తుండగా ఆ విధానం కెమెరాల ద్వారా చిత్రీకరణ జరిపి వ్రత పురోహితులు చెప్పిన ఈ విధంగా నేరుగా భక్తులు తమ ఇళ్ల వద్ద నే వ్రతాలు ఆచరించుకోవచ్చు.ప్రతిరోజు ఉదయం ఒకసారి 9:30 నిమిషములకు ప్రారంభమయ్యే ఏ విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వ్రతం అనంతరం భక్తులకు పోస్టు ద్వారా స్వామివారి ప్రసాదం పంపనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

### ఈ ఏడాది దేవాలయాలపై దాడులు జరిగింది తక్కువే

జిల్లాలో నంది విగ్రహాన్ని దుండగులు అపవిత్రం చేశారని ఫిర్యాదు వచ్చిందని, దానిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 47,593 ప్రార్ధనా మందిరాలు ఉండగా 10 శాతం మందిరాల్లోనే సీసీ కెమెరాలు ఉన్నట్లు తెలిపారు. మిగిలిన మందిరాలలో సీసీ కెమెరాలు అమర్చాలని నిర్వాహకులకు నోటీసులు ఇచ్చామన్నారు. శ్రీకాకుళంలో వర్షాల కారణంగానే దేవుడి విగ్రహం చెయ్యి విరిగిందని వివరించారు. కర్నూలులో విగ్రహం అపహరించిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

### ఎస్పీ బాలుకు భారతరత్న ఇవ్వండి : సీఎం జగన్

కుదుటపడకపోవడంతో తుదిశ్వాస విడిచారు. 4 దశాబ్దాలపాటు సినీ సంగీత ప్రపంచానికి సేవలు చేసిన బాలు.. 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడారు. దేశంలోని ప్రతి ఇంటికీ ఆయన పేరు సుపరిచితం.

## నేడు జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు విద్యార్థులకు పిలుపు నిచ్చిన గిరిజన సంఘం నాయకులు

అనంతగిరి : మండల కేంద్రంలో గిరిజన సంఘం కార్యాలయం ఆవరణలో గిరిజన సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా నరజీ. మలేశ్వరరావు మాస్టర్ అధ్యక్షతన జివో నెం.3 సాధన కమిటీ సెంట్రల్ కమిటీ సభ్యులుగా ప్రదాని. సోమర మాస్టర్.వంతల.భాస్కరరావు మాస్టర్లు మాట్లాడుతూ ఈనెల నెల 29 జరిగే ఆంధ్ర. తెలంగాణ ఉమ్మడి రాష్ట్రల మన్యంరాష్ట్ర బంద్ జయప్రదం చేయాలని జివో నెం.3 ఉమ్మడి రాష్ట్రాలు పెట్టిన రివ్యూ పిటిషన్ పునఃపరిశీలించి చట్టబద్ధత కల్పించి జీ ఓ నెంబర్ 3 ని కాపాడాలని నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియా లో చేర్చాలని గిరిజన స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో...శెట్టి రాంబాబు. కె. రఘు. పి.దేముడు మాస్టర్లు గిరిజన సంఘం నాయకులు డి. గంగరాజు. కె. మోస్య. జి.దేవన్న. జనసేన నాయకులు మురళి జీఓ.నెంబర్.3 సాధన కమిటీ సభ్యులు దయనీది. సింహాద్రి, మోస్య పాల్గొన్నారు.

## శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీసీ కెమేరాలు ఏర్పాటు



భీమునిపట్నం : భీమిలీ తగరపువలస రోడ్ లో ఉన్న శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో భద్రతా ఏర్పాట్లలో భాగంగా సిసి కెమేరాల ను భీమిలి సి ఐ జి. శ్రీనివాస్, మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రాం బాబు లు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల సూర్య నారాయణమూర్తి, కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, ట్రస్టీ ఉసిరికల. తాతాజీ, ఆలయ అర్చకులు పురాణం శేషా చార్యులు, శ్రీవిష్ణు, ఆలయ సభ్యులు, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : స్పందన మరియు ఇ.ఆర్.పి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా. జి. సృజన ఆదేశించారు. సోమవారం జీవి.ఎం.సి. సమావేశ మందిరం నుండి జి.వి.ఎం.సి. హెచ్.ఓ.డిలతో కలిసి అన్ని జోనల్ కమిషనర్లు వార్డు ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా స్పందనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఈ రోజు సాయంత్రం లోగా పూర్తీ చెయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించిన అంశంపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు ఎక్కువుగా పెండింగులో ఉన్నాయని రెవెన్యూ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సి. అధికారులు మరియు అన్ని జోనల్ కమిషనర్లు, వార్డు ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా డిఎం అండ్ హెచ్‌వోగా డాక్టర్ పి.ఎస్.సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరణ



విశాఖ సిటీ: విశాఖపట్నం జిల్లా మెడికల్ మరియు హెల్త్ ఆఫీసర్ గా డాక్టర్ పి ఎస్ సూర్యనారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యాలయంలో సోమవారం పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ పి ఎస్ సూర్యనారాయణ గతంలో ట్రైనింగ్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై డిఎంఅండ్హెచ్ఓ గా నియమితులయ్యారు. ఇంతకాలం డిఎంఅండ్హెచ్ఓ గా విధులు నిర్వహించిన డాక్టర్ తిరుపతి వరకు జోనల్ మలేరియా ఆఫీసర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి ఎస్ సూర్యనారాయణకు అభినందనలు తెలుపుతున్న జిల్లా వైయస్ఆర్ ట్రేడ్‌యూనియన్ ప్రెసిడెంట్ సి.హెచ్. చంద్రశేఖర్, రిటైర్డ్ డి.యం.&హెచ్.ఓం డా.జె. సరోజిని, డా. యస్.కె.ఇ. అప్పారావు, డా. వసుంధర , ఆఫీసీ సుపరిరెండెంట్ మంగరాజు మరియు వై. నారాయణరావు, తదితరులు.

# సామాజిక మార్పుకు జాషువా రచనలు ఉపయుక్తం

## - వర్సిటీలో జాషువా 125వ జయంతి నిర్వహణ

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : సామాజిక మార్పుకు గుర్రం జాషువా రచనలు ఎంతో ఉపయుక్తంగా నిలచాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వర్సిటీ పరిపాలనా భవనంలో సోమవారం ఉదయం నిర్వహించిన జాషువా జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం మహనీయులు చేసిన త్యాగాలు, కృషిని స్మరించుకోవాలన్నారు. విద్యను అందుకోవడం ద్వారా అభివృద్దిలో భాగస్వాములు కావడం సాధ్యపడుతుందన్నారు. దీనిని బలంగా విశ్వసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫీజురీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రయాణం సంక్లిష్టమైనదైనా, లక్ష్యం దిశగా పనిచేసిన విధానం గుర్రం జాషువా నుంచి నేర్చుకోవాలన్నారు. సానుకూల దృక్పధాన్ని అలవరచుకోవడం ఎంతో అవసరమన్నారు. మన నడవడిక, వ్యక్తిత్వం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్ద వేడుకలకు చేరువవుతున్న ఏయూ ప్రగతికి ప్రతీ వ్యక్తి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఏయూ ఎస్సీ,ఎస్టీ బోధన ఉద్యోగుల సంక్షేమ సంఘం అద్యక్షులు ఆచార్య పి.అర్జున్ మాట్లాడుతూ అసమానతలు రూపుమాపడానికి, సామాజిక మార్పుకు జాషువా రచనలు ఉపయుక్తంగా నిలచాయన్నారు. ఆచార్య టి.వెంకట క్రిష్ణ మాట్లాడుతూ నిమ్న వర్గాల జీవితాలను, జీవనాన్ని ప్రతిబింబిస్తూ జాషువా చేసిన రచనలు నిరుపమానమన్నారు. ఆయనకు ఏయూ కళాప్రపూర్ణను అందించిందని గుర్తుచేసారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, డాక్టర్ ప్రసాద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న విజయసాయిరెడ్డి

తిరుమల : తిరుమల శ్రీవారిని ఎంపీ విజయసాయి రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే కొంతమంది రాజ్యాంగాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి వారికి బుద్దని ప్రసాదించాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఇక తిరుమలలో నిర్వహిస్తున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య ధ్వజావరోహణంతో ముగిసిన సంగతి తెలిసిందే.

ఉత్సవాల్లో చివరి రోజైన శ్రీవారికి చక్రస్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు.



# ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ప్రారంభం



విశాఖపట్నం : కలెక్టరు కార్యాలయం ఆవరణలో వై.ఎస్.ఆర్. ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం పోస్టరును మరియు కరపత్రికను పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎం. పి. వెంకట సత్యవతి, జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్, ఇ .పి.డి .సి .ఎల్. సి. ఎం. డి. నాగలక్ష్మి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోకుండా ఉండాలన్నా, సబ్ స్టేషన్ పై లోడ్ ఎక్కువవడం వలన లో ఓల్టేజ్ సమస్య రాకుండా ఉండాలన్నా, రైతులకు మంచి జరగాలన్నా తప్పనిసరిగా మీటర్లు పెట్టాలని తెలిపారు. ఎన్ని గంటలు కరెంట్ వస్తుంది, ఎంత నాణ్యమైన కరెంటు వస్తుంది, రావలసిన ఓల్టేజ్ లో వస్తుందా లేదా అని తెలుసుకొని వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టవచ్చునని మంత్రి తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ సూర్యప్రతాప్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సింహాచలం నాయుడు మరియు ఇతర అధికారులు హాజరు అయ్యారు.

# ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



**జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌కి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం**

విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ని కలిసి పార్మాసిటీ నిర్వాసితులు 170 మంది కి ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు ఇవ్వలేదని ,అలాగే మేజర్ ఢ మారీడ్ కోట లో 500 కి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మరియు పార్మాసిటీ కంపెనీలు సిఎస్ఆర్ నిధులు నుండి పార్మాసిటీ కాలనీలు అభివృద్ధి చేయాలని పార్మ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్మాసిటీ నాయకులుఇల్లపు ప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలి



మధురవాడ : ఎస్సి వర్గీకరణ అమలకు తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎం ఆర్ పి ఎస్ అధక్ష్యుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

మహా విశాఖ 7 వార్డ్ పరిధి మిదిలాపూరి ఊడా కోలని లో ఆంధ్రప్రదేశ్ రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంద కృష్ణ మాదిగ విలేకర్లతో మాట్లాడుతూ నాకు కులం కన్న మతం కన్న నా మానవత్వమే మిన్న అని అన్నారు, క్రియలేని రూపమే మాదిగ దండోరా పోరాటం, మాదిగ హక్కుల పోరాటమే A,B,C,D వర్గీకరణ అని తెలిపారు. వర్గీకరణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం లోని ఆంశం అని సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చి నెల రోజులైనా ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించ లేదని తెలిపారు. తన తండ్రి వైస్సార్ ఆశయ సాధన కోసం పోరాడాతానని చెప్పిన ముఖ్య మంత్రి ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు, ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్సి వర్గీకరణ కోసం అమోదం తెలిపారని, తండ్రి ఆశయం నెరవెర్చుకోవటం కోసం దేవుని నమ్మిన వ్యక్తి గా అయన ఆశయం అడుగుజాడల్లో నడవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 55వవార్డులో గుర్రం జాషువా 125 జయంతి వేడుకలు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు జాషువానగర్లో, జాషువానగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 125వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని శ్రీ గుర్రం జాషువా గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అధికారి సచివాలయాల పనితీరును పరిశీలించాలి

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన

విశాఖపట్నం : వారంలో రెండు రోజులు సచివాలయాలను సందర్శించాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా. జి. సృజన ఆదేశించారు. జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం నుండి జోనల్ కమిషనర్లు మరియు వార్డు ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోనల్ కమిషనర్లతో పాటు, వార్డు ప్రత్యేక అధికారులు వారంలో రెండు రోజులు సచివాలయమును సందర్శించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తీ స్థాయిలో సేవలను అందించాలని ఆదేశించారు. అదే విధంగా సిబ్బంది హాజరు తో పాటూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తనిఖీ చేసి వారికి పలు సూచనలు, సలహాలు జారీ చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం గావ్యవహరించిన వారిపై చర్యలు తీసుకురావడానికి కమిషనర్ దృష్టికి తీసుకు రావాలని కమిషనర్ ఆదేశించారు.

# భగత్‌సింగ్ కు నివాళులర్పించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : భగత్ సింగ్ దేశభక్తిని ధైర్యసాహసాలను ఈ నాటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం రామకృష్ణ బీచ్ లో గల భగత్సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భగత్ సింగ్ ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్న పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించాడని తెలిపారు.. పదమూడేళ్ల ప్రాయంలో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమం కూడా భగత్ పై విపరీత ప్రభావం చూపింది. ప్రత్యక్షంగా ఆ స్వాతంత్ర్య పోరాటంలో మొదటిసారి పాల్గొన్నాడని చెప్పారు.

భగత్ సింగ్, అసమాన దేశభక్తుడని, జ్వలించే నిప్పుకణిక, రెపరెపలాడే విప్లవ పతాకగా ఆయన అభివర్ణించారు. భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయని, 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ధైర్యంగా ఉరి కంబానికి వెళ్లాడన్నారు. ఆయనను తన స్నేహితులయిన విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ గురులతో బ్రిటీషువారు ఉరితీశారన్నారు. ఆయన ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి తరువాతి తరాలకు చేరి దేశ స్వాతంత్రోద్యమం ఉప్పెనలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు నాయకులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com